జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన దినపత్రికలో
పుట్టినరోజు / ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు రూ. 500
కోర్టు నోటీసులు / పబ్లిక్/ కంపెనీస్ నోటీసులు రూ. 600
Contact : 8886022523, 9000621111, 9948725373

సంపుటి 16 సంచిక 56 విశాఖపట్నం | బుధవారం 18 అక్టోబరు 2023 | 8 పేజీలు | వెల : 5.00

# విశాఖలో అంత ఈజీ కాదు..!



విశాఖపట్టణం, అక్టోబరు 17,:ప్రజాపాలన ప్రతినిధి : విశాఖ నగరంలో ఎలాగైనా పాగా వేయాలని వైసీపీ భావిస్తోంది. నగరంలోని నాలుగు నియోజకవర్గాలతో పాటు గాజువాక నియోజకవర్గాన్ని సైతం కైవసం చేసుకోవాలని పావులు కదుపుతోంది. అందులోభాగంగా విశాఖ తూర్పు నియోజకవర్గం నుంచి సిట్టింగ్ ఎంపి ఎంవీఎస్ సత్యనారాయణ ను బరిలో దించాలని డిసైడ్ అయ్యింది. ఏకంగా నియోజ కవర్గ ఇన్చార్జ్ బాధ్యతలను అప్పగించింది. విశాఖ ఎంపీగా ఉన్న సత్యనారాయణను ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటిం చడంపై అప్పటివరకు పార్టీ బాధ్యతలు మోసిన నాయకులు షాక్ కు గురయ్యారు. నహాయం నిరాకరణ చేస్తూ వచ్చారు. అయినా సరే తనదే విజయం అనిఎంవివిఎస్ సత్యనారాయణ భావిన్తున్నారు. ఇక్కడ తెలుగుదేశం పార్టీకి చెందిన సిట్టింగ్ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు ఉన్నారు. వరుసగా నాలుగు సార్లు ఇదే నియోజకవర్గం నుంచి విజయంసాధించారు. 2014, 2019 ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులు ఓటమి చవి చూశారు. అందుకే ఈసారి ఎలాగైనా వెలగపూడిని దెబ్బ కొట్టాలని జగన్ భావిస్తున్నారు. అర్థ బలం, అంగ బలం అధికంగా ఉన్న ఎంపీ ఎంవీఎస్ సత్యనారాయణ బరిలో దించితే వెలగపూడి రామకృష్ణ బాబు మట్టి కరవడం ఖాయమని భావిస్తున్నారు. అన్నింటికి మించి ఎంవీఎస్ వెలగపూడి రామకృష్ణ బాబు సామాజిక వర్గానికి చెందినవారు కావడం తో..పోటీ ఆసక్తికరంగా మారుతుందని అంచనా వేస్తున్నారు. (మిగతా 2లో..)

# 2040 నాటికి చంద్రుడి పైకి తొలి ఇండియన్
## గగన్‌యాన్ మిషన్‌పై మోదీ సమీక్ష




న్యూఢిల్లీ:ప్రజాపాలన ప్రతినిధి : 2040 నాటికి చంద్రుడి పైకి తొలి భారతీయుడిని పంపాలనే లక్ష్యాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ శాస్త్రవేత్తల ముందుంచారు. 2035 నాటికి భారత అంతరిక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. వీనస్ ఆర్బిటర్ మిషన్, మార్స్ ల్యాండర్‌తో కూడిన ఇంటర్ ప్లానెటరీ మిషన్ల కోసం కృషి చేయాలని శాస్త్రవేత్తలను కోరారు. భారతదేశ గగన్‌యాన్ మిషన్ ప్రగతిని ఉన్నత స్థాయి అధికారుల సమావేశంలో ప్రధాని మంగళవారం నాడు సమీక్షించారు. కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్, ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) చైర్మన్ సి.సోమనాథ్, ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. హ్యూమన్ రేటెడ్ ప్రయోగ వాహనాలతో పాటు (హెచ్ఎల్‌వీఎం3), 20 ప్రధాన పరీక్షల గురించి ఈ సమావేశంలో ప్రధాని చర్చించారు. క్రూ ఎస్కేప్ సిస్టం టెస్ట్ వెహికల్ తొలి ప్రదర్శనను ఈనెల 21న షెడ్యూల్ చేయగా, 2025లో గగన్‌యాన్ ప్రయోగం చేయాలని సమావేశంలో నిర్ణయించారు. చంద్రయాన్, ఆదిత్య-1 అంతరిక్ష ప్రయోగాలు విజయవంతమైన క్రమంలో భవిష్యత్తులో మరిన్ని ప్రతిష్ఠాత్మక లక్ష్యాలతో ముందుకు వెళ్లాలని శాస్త్రవేత్తలకు ప్రధాని సూచించారు. ఇందులో భాగంగా 2040 నాటికి చంద్రుడిపైకి తొలి భారతీయుడిని పంపాలని, 2035 నాటికల్లా భారత అంతరిక్ష కేంద్ర ఏర్పాటు కావాలని వారికి సూచించారు.

## కంపెనీలు కుమ్మక్కై స్టీల్, సిమెంట్ ధరలు పెంచేస్తున్నాయి : నితిన్ గడ్కరీ



న్యూఢిల్లీ :ప్రజాపాలన ప్రతినిధి : నూతన టెక్నాలజీని అందిపుచ్చుకునేందుకు కంపెనీలు సిద్ధంగా లేకపోవడంతో సమగ్ర ప్రాజెక్ట్ నివేదికల (డీపీఆర్) తయారీలో భారత జాతీయ హైవే అథారిటీ (ఎన్‌హెచ్ఏఐ) ఇబ్బందులు ఎదుర్కొంటోందని రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ ఆవేదన వ్యక్తం చేశారు. నూతన టెక్నాలజీల వాడకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని చెప్పారు. క్రిసిల్ ఇండియా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కాంక్లేవ్ 2023ని ఉద్దేశించి మంత్రి మాట్లాడారు. స్టీల్, సిమెంట్ పరిశ్రమలో దిగ్గజాలు సిండికేట్‌గా ఏర్పడి ధరలను పెంచుతున్నారని మండిపడ్డారు. డీపీఆర్‌లు సిద్ధం చేయడంలో ఎన్‌హెచ్ఏఐకి ప్రధాన సమస్యగా మారిందని, ఏ ప్రాజెక్టుకూ సరైన డీపీఆర్ లేదని చెప్పారు. డీపీఆర్‌లు రూపొందించే కంపెనీలు నూతన టెక్నాలజీ, పరిశోధనని అంగీకరించడం లేదని, డీపీఆర్‌ల ప్రమాణాలు కూడా పడిపోయాయని అన్నారు. చైనాలో రవాణా వ్యయం 8-10 శాతం ఉంటే భారత్‌లో ఇది 14-16 శాతంగా ఉందని చెప్పారు.

## పెరుగుతున్న జనాభాకు
# ప్రస్తుత వ్యవసాయం సరిపోతుందా..?
## ఆగ్రోఎకో 2050 రిపోర్ట్ నివేధికలో షాకింగ్ విషయాలు..



విజయవాడ,అక్టోబర్17: ప్రజాపాలన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రధాన జీవనాధారం వ్యవసాయం రాష్ట్రంలో ఎక్కువమంది వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారుఇలాంటి వ్యవసాయ రంగాన్ని రైతులకు లాభసాటిగా మార్చేందుకు ఏపీ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుంది..రైతులకు అవసరమైన సదుపాయాలు కల్పించడంతో పాటు విత్తనాలు, ఎరువులు అన్నీ కూడా ప్రభుత్వమే నేరుగా రైతులకు అందించేలా చర్యలు తీసుకుంటుంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏర్పాటుచేసిన రైతు భరోసా కేంద్రాలు రైతులకు వరంగా మారాయిఈ క్రాపింగ్ నుంచి పండించిన పంటలు అమ్ముకునే వరకూ ఆర్బీకేల ద్వారా ప్రత్యేక ఏర్పా ట్లు చేస్తోంది ప్రభుత్వం.. రైతులకు మద్దతు ధర ఖచ్చితంగా వచ్చేలా చర్యలు తీసుకోవాలని సీఎం జగన్ పదేపదే అధికారులను ఆదేశిస్తున్నారుపర్యావరణ అనుకూలంగా ఉండే సహజసిద్ధ వ్యవసాయానికి కూడా అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది ప్రభుత్వంరైతులకు తక్కువ పెట్టుబడితో పర్యావరణ హితంగా ఉండేలా నేచురల్ ఫార్మింగ్ ను ప్రోత్సహిస్తుంది. (మిగతా 2లో..)

## పటాసుల ఫ్యాక్టరీలో పేలుళ్లు.. తొమ్మిది మంది దుర్మరణం



చెన్నై: ప్రజాపాలన ప్రతినిధి :తమిళనాడులో మరో ఘోర ప్రమాదం జరిగింది. విరుదునగర్ జిల్లాలోని కమ్మపట్టి గ్రామంలోగల ఓ పటాసుల కంపెనీలో భారీ పేలుడు సంభవించింది. దాంతో ఒక్కసారిగా ఫ్యాక్టరీ నుంచి హాహాకారాలు వినిపించాయి. స్థానికులు వెంటనే పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఇంతలోనే ఫ్యాక్టరీలో మరో పేలుడు సంభవించింది.హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ఫైరింజన్‌ల సాయంతో మంటలను ఆర్పేశారు. ఘటనా ప్రాంతం నుంచి ఐదు మృతదేహాలను వెలికితీసి పోస్టుమార్టానికి పంపించారు. కాలిన గాయాలైన వారిని చికిత్స నిమిత్తం సమీప ఆస్పత్రికి తరలించారు.ఆస్పత్రిలో చికిత్స పొందుతూ వారిలో నలుగురు మరణించారు. దాంతో మొత్తం మృతుల సంఖ్య 9 కి పెరిగింది. కాగా, ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఘటనకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సి ఉందన్నారు.

## నారా భువనేశ్వరీ నిరసనలకు పోలీసుల అనుమతి నో
### మండిపడ్డ మాజీ సిఎం సతీమణి..



రాజమహేంద్రవరం కేంద్రకారాగారం వద్ద చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి నేటి నుంచి రెండు రోజుల పాటు చేపట్టనున్న నిరసన కార్యక్రమానికి అనుమతి లేదని ఏపీ పోలీసులు పేర్కొన్నారు. అంతేకాకుండా, ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు, భువనేశ్వరిని కలిసి సంఘీభావం ప్రకటించేందుకు టీడీపీ వర్గాలను అనుమతించబోమని స్పష్టం చేశారు. ఈ మేరకు నోటీసులు జారీ చేశారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకుంటామంటూ హెచ్చరించారు.మరోవైపు పోలీసుల తీరుపై టీడీపీ మండిపడింది. జగన్ రెడ్డి కక్ష సాధింపు చర్యలకు దిగారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. నారా భువనేశ్వరికి సంఘీభావం తెలపడానికి రావద్దంటూ పోలీసులు ఆదేశాలు జారీ చేయడమేంటని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టింది.

నా బిడ్డలను కలువకూడదా నారా భువనేశ్వరి..

చంద్రబాబు అరెస్ట్ నేపథ్యంలో..భువనేశ్వరీ మరో సంచలన ట్వీట్ చేశారు. చంద్రబాబుకు మద్దతుగా రాజమండ్రిలో ఉన్న నన్ను మా బిడ్డల్లాంటి కార్యకర్తలు కలవకూడదా..? అంటూ ప్రశ్నించారు భువనేశ్వరీ. నాకు మనోధైర్యం కలిగించేలా టీడీపీ శ్రేణులు సంఘీభావ యాత్ర చేపడితే తప్పేముంది..? అని భువనేశ్వరీ ట్వీట్ చేశారు. బాధలో ఉన్న అమ్మను కలుస్తామంటే చర్యలు తీసుకుంటామని పోలీసులు నోటీసులివ్వడమేంటీ..? ( అంటూ నిలదీశారు.

## సుప్రీంలో బాబు పిటిషన్‌పై ముగిసిన వాదనలు..
### తీర్పును రిజర్వు చేసిన ధర్మాసనం



న్యూఢిల్లీ,ప్రజాపాలన ప్రతినిధి : : ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కేసులో తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో వాదనలు ముగిసాయి. ధర్మాసనం తీర్పును రిజర్వు చేసింది. చంద్రబాబు వయస్సు రీత్యా ఇదే కేసులో మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలన్న చంద్రబాబు తరఫు న్యాయవాదుల అభ్యర్ధనను ధర్మాసనం తోసిపుచ్చింది.ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ చంద్రబాబు దాఖలు చేసిన ఈ పిటిషన్‌ను జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ బేలా ఎం. త్రివేదితో కూడిన ధర్మాసనం విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే. మంగళవారం మధ్యాహ్నం భోజన విరామం అనంతరం ఏపీ సీఐడీ తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనలు ప్రారంభించారు. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17(ఏ) చంద్రబాబు నాయుడుకు వర్తించదన్న తన వాదనకు బలం చేకూర్చే కొన్ని పాత తీర్పులను ఉదహరించారు. 2015-16లో ఈ కుంభకోణం జరిగిందని, అప్పటికి సెక్షన్ 17(ఏ) ఉనికిలోనే లేదని తెలిపారు.

# నేషనల్ అవార్డు అందుకున్న అల్లు అర్జున్..
## తొలి తెలుగు హీరోగా చరిత్ర సృష్టించిన బన్నీ..!



ఢిల్లీ: ప్రజాపాలన ప్రతినిధి :69వ నేషనల్ అవార్డుల వేడుక న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో అంగరంగ వైభవంగా జరుగుతుంది. ఇన్నాళ్లు అందని ద్రాక్షలాగా మారిపోయిన బెస్ట్ యాక్టర్ అవార్డును అల్లు అర్జున్ అందుకున్నాడు. దశాబ్దాల చరిత్ర కలిగిన తెలుగు సినిమాలో ఇప్పటివరకు మహామహులే సాధించలేని అరుదైన ఘనతను అల్లు అర్జున్ సాధించి సంచలనం సృష్టించాడు. ఇక అల్లు అర్జున్ అవార్డు తీసుకుంటున్న వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాను ఊపేస్తుంది. ఈ అవార్డు ఫంక్షన్‌లో ముందుగా నిర్మాత నవీన్ ఎర్నేని, దర్శకుడు బుచ్చిబాబు సనాలు ఉప్పెన సినిమాకు గానూ జాతీయ అవార్డులు అందుకున్నారు. అనంతరం బెస్ట్ యాక్షన్ డైరెక్టర్‌గా కింగ్ సోలోమాన్ ఆర్ఆర్ఆర్ సినిమాకు అవార్డును అందుకున్నాడు. ఆ తర్వాత ఉత్తమ కొరియోగ్రాఫర్‌గా నాటు నాటు పాటకు ప్రేమ్ రక్షిత్, ఉత్తమ నేపథ్య సంగీత దర్శకుడిగా ఎమ్.ఎమ్. కీరవాణి(ఆర్ఆర్ఆర్), ఉత్తమ సింగర్‌గా కాల భైరవ(ఆర్ఆర్ఆర్), ఉత్తమ గేయ రచయితగా చంద్రబోస్(కొండపొలం), ఉత్తమ వీఎఫ్ఎక్స్‌కు గానూ శ్రీనివాస్ మోహన్(ఆర్ఆర్ఆర్) అవార్డులు అందుకున్నారు. అన్ని వర్గాలను అలరించిన వినోదాత్మక చిత్రంగా ఆర్ఆర్ఆర్‌కు గానూ రాజమౌళి 69వ నేషనల్ అవార్డును అందుకున్నాడు.

## పెరుగుతున్న జనాభాకు

# ప్రస్తుత వ్యవసాయం సరిపోతుందా..?

(మొదటి పేజీ తరువాయి)

ఇక రాష్ట్ర సుస్థిర అభవృద్ధికి రాబోయే రోజుల్లో మరింత వృద్ధి రేటు పెరిగేందుకు ప్రకృతి వ్యవసాయం ఉపయోగపడుతుందని తాజాగా వెల్లడించింది..దీనికి సంబంధించి రాష్ట్రంలో వ్యవసాయ రంగంపై రైతు సాధికార సమితి పలు అంతర్జాతీయ సంస్థలతో కలిసి ఓ నివేదికను సిద్దం చేసింది. ఆగ్రో ఎకో 2050 నివేదిక ద్వారా రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయం-ప్రయోజనాలను వివరించింది.

ఆగ్రో ఎకో 2050 నివేదికలో కీలక అంశాలు

ఆంధ్రప్రదేశ్ లో స్థిరవైన వ్యవసాయ వ్యవస్థను నిర్మించడం కోసం సహజ వ్యవసాయాన్ని ఎక్కువగా పాటించడం ప్రధాన మార్గం అని ఆగ్రో ఎకో 2050 నివేదిక పేర్కొంది.సహజ,ప్రకృతి వ్యవసాయం ద్వారా స్థిరవైన వ్యవసాయ వ్యవస్థనున నిర్మించ వచ్చని వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్ లో రైతుసాధికార సంస్థ , ఫ్రెంచ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్, మరియు యునైటెడ్ నేషన్స్ యొక్క ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ కలిసి ఈ నివేదికను రూపొందించాయి. సహజ వ్యవసాయం,ఆగ్రో ఎకాలజీ,పారిశ్రామిక వ్యవసాయం పై అధ్యయనం చేసిన తర్వాత రాబోయే రోజుల్లో ఎలాంటి వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వాలనే దానిపై ఈ నివేదికలో స్పష్టంగా పేర్కొన్నారు..ముఖ్యంగా జనాభా పెరుగుదల,వ్యవసాయ ఉత్పత్తుల అవసరం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని 2050 వరకూ అవసరమైన వాటిపై నివేదిక ఇచ్చిందివ్యవసాయం ద్వారా రాష్ట్రఆనికి స్థిరవైన భవిష్యత్తు మార్గాన్ని ఇచ్చేలా ఆగ్రోఎకో 2050లో పేర్కొన్నారు. 2020 నాటికి ఐదు కోట్లపైబడిన జనాభా కలిగిన రాష్ట్రవైన ఆంధ్రప్రదేశ్, 2050లో 60 మిలియన్ల జనాభాను చేరుకుంటుందని అంచనా వేసారుఅయితే పెరుగుతున్న జనాభాకు తగ్గట్లుగా ఆహారం,ఉపాధి మరియు ఆర్థిక వృద్ధికి పెరుగుతున్నడిమాండ్‌లను తీర్చడానికి ప్రస్తుతం ఉన్న వ్యవసాయ వ్యవస్థలను పునఃపరిశీలించవలసి ఉంటుందని నివేదికలో పేర్కొన్నారు..అటు పారిశ్రామిక వ్యవసాయం విషయంలో,సింథటిక్ రసాయ నాలపై ఆధారపడిన సాంప్రదాయిక విధానం కూడా సగానికి తగ్గించబడింది, 2050 వరకూ వ్యవసాయంలో తీసుకోవల్సిన చర్యలపై నివేదిక 2019 నుండి 2050 వరకు వ్యవసాయం మరియు అనుబంధ కార్యకలాపాల %+వాా%లో 6 శాతం వార్షిక వృద్ధిని సాధించగలదని అంచనా వేసారు..వ్యవసాయ శాస్త్రం ద్వారా ఆర్థిక రంగం ఆశాజనకంగా ఉందని అధ్యయనం పేర్కొంది.రైతులకు ఆదాయం గణనీయంగా ఉండటంతో పాటు రైతు అభివృద్ధి కి దారి తీస్తుందని పేర్కొంది..అయితే వ్యవసాయంలో ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్లలో స్థిరమైన భూ వినియోగం ఒకటని నివేదిక లో పేర్కొన్నారు..సహజ వ్యవసాయం ద్వారా బీడు మరియు బంజరు భూముల పునరుత్పత్తి ఉంటుందని పేర్కొన్నారు..2050 నాటికి సాగు విస్తీర్ణాన్ని 8 మిలియన్ హెక్టార్లకు పైగా పెంచుతుందని పేర్కొన్నారువాతావరణ మార్పులను తగ్గించడానికి నేల సేంద్రీయ కార్బన్నేల ఆరోగ్యం మరియు వ్యవసాయ-జీవవైవిధ్యాన్ని సహజ వ్యవసాయం ప్రోత్సహిస్తుందని ఆగ్రోఎకో 2050 లో పొందుపరిచారు..ఈ నివేదికకు సంబంధించిన అధ్యయన ఫలితాలపై కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖతో రైతు సాధికార సంస్థ చర్చించింది.సహజ,ప్రకృతి వ్యవసాయం ద్వారా ఒక హెక్టారుకు మొక్కల ఆహార కేలరీల మొత్తం దిగుబడి 2019లో 31వేల కిలో కేలరీలు ఉంటే 2050 నాటికి 36వేల కిలో కేలరీలకు పెరుగుతుందని అంచనా వేసింది.

## విశాఖలో అంత ఈజీ కాదు..!

(మొదటి పేజీ తరువాయి)

అయితే అది అనుకున్నంత ఈజీ అయ్యే పరిస్థితిలో లేదు. స్థానిక వైసీపీ నేతలు సహాయ నిరాకరణ చేస్తుండటమే అందుకుకారణం. 2014 ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిగా వంశీకృష్ణ శ్రీనివాస్ పోటీ చేశారు. నియోజకవర్గంలో యాదవ సామాజిక వర్గం అధికంగా ఉండడంతో.. అదే వర్గానికి చెందిన వంశీ కి టికెట్ ఇచ్చారు. అయినా సరేఆయనకు ఓటమి తప్పలేదు. 2019 ఎన్నికల్లో మహిళా నేత అక్కరామని విజయనిర్మలకు టికెట్ ఇచ్చారు. ఆమె సైతం నెగ్గుకు రాలేకపోయారు. వైసీపీ అధికారంలోకి రావడంతో వంశీకృష్ణకు ఎమ్మెల్సీపదవి, విజయనిర్మలకు నామినేటెడ్ పదవి కేటాయించారు. 2024 ఎన్నికల్లో వీరిద్దరినీ కాదని.. సిట్టింగ్ ఎంపీ ఎంవీవీఎస్ తో జగన్ ప్రయోగం చేస్తున్నారు. అయితే నేతల సహాయ నిరాకరణ ఉండడంతోఇక్కడ గెలుపు అంత ఆషామాషీ కాదని విశ్లేషకులు భావిస్తున్నారు.విజయదశమి నుంచి.. విశాఖలో సీఎం జగన్ పాలన ప్రారంభిస్తారని వార్తలు వస్తున్నాయి. సరిగ్గా సీఎం క్యాంప్ ఆఫీస్ ముఖద్వారంగాభావించే విశాఖ తూర్పు నియోజకవర్గంలో ఎలాగైనా పాగా వేయాలని జగన్ భావిస్తున్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులు చూస్తుంటే ఇది అంత సులువు కాదని తెలుస్తోంది. ఎంపీ ఎంవీవీఎస్ సత్యనారాయణతూర్పు నియోజకవర్గం వైసీపీ సమావేశం నిర్వహించారు. దీనికి వంశీకృష్ణ, విజయనిర్మల గైర్హాజరయ్యారు. ఎంవీవీఎస్ సత్యనారాయణకు సహకరించేది లేదని సంకేతాలు పంపారు. దీంతో వైసిపి శ్రేణుల్లోఆందోళన నెలకొంది. అయితే జగన్ కలుగజేసుకొని మిగతా నాయకులను సముదాయిస్తారని ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే ఇక్కడ రెండుసార్లు ప్రయోగం చేశారని.. మూడో ప్రయోగానికి సిద్ధపడ్డారని.. ఇదికూడా వర్కౌట్ అయ్యే పరిస్థితి లేదని విశ్లేషణలు వెలువడుతున్నాయి.

## వెంకట్ జగన్ ఫ్రెండ్స్ ఆద్వర్యంలో బారీ అన్నసంతర్పణ కార్యక్రమం



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి అక్టోబర్ 17: మూడవ దినమున అన్నపూర్ణ దేవి అవతారంలో కొలువైన కనకదుర్గమ్మ తల్లి నవరాత్రులు సందర్భంగా గొట్టిపల్లి పంచాయతీ పరిధిలో గల ఈతపేట నందు స్వాతి లేఅవుట్ లో వెంకట్ జగన్ ఫ్రెండ్స్ ఆద్వర్యం భారీ అన్నదాన సంతర్పణ కార్యక్రమం చేపట్టడం జరిగింది దేవి నవరాత్రులు సందర్భంగా మాల ధారణ ధరించి నిత్యం అమ్మవారి సన్నిధిలో గడిపటం తో పాటు మూడవ దినమున అన్నపూర్ణ దేవి అవతారంలో కొలువైన కనకదుర్గమ్మ తల్లి దీవెనలతో ఇల్లాపు వెంకట్ జగన్ ఫ్రెండ్స్ ఆద్వర్యం లో గొట్టిపల్లి పంచాయతీ ఈతపేట నందు భారీ అన్నదాన సంతర్పణ కార్యక్రమం చేపట్టి భవానీలు అంతా భక్తి శ్రద్ధలతో వేద పండితులు మంత్రోచ్చారణ మద్య పూజలో పాల్గొని దేవీ ఆశీర్వాదాలు పొందుకొని అన్నదానం లో పాల్గోవడం జరిగింది గొట్టిపల్లి తో పాటు చుట్టు పక్కల ప్రాంతాలు నుంచి సుమారు 2000 మంది భక్తులు అన్నదాన సంతర్పణ కార్యక్రమం లో పాల్గొని దేవీ ప్రసాదం స్వీకరించడం జరిగింది ఈ అన్నదాన సంతర్పణ కార్యక్రమం లో ఇల్లాపు వెంకట్ జగన్ - గొట్టిపల్లి సర్పంచ్ గంటా జగదీశ్వర్రావు - బి.రాజేష్ - బి.రవి - వై.అప్పలరాజు(మాస్) - నర్సింగ్ - సత్యం - ఏ.యస్.వి.యస్ లక్ష్మిపతి రావు - యాత పేట గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు దగా చేస్తున్న జగన్ ప్రభుత్వం: మద్దూరి వీరారెడ్డి

పల్నాడు జిల్లా. నరసరావుపేట. అక్టోబర్ 17 (ప్రజాపాలన ప్రతినిధి.)పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలుగు రైతు నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతుల పరిస్థితి, అగమ్య గోచరంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు మద్దూరీ వీరారెడ్డి మాట్లాడుతూ కృష్ణా జలాలను పంపకము చేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల ఆంధ్రప్రదేశ్ కి నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. సాగునీరు, తాగునీరు విషయంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని, నీరు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు రాదో, తెలియని పరిస్థితిలో రైతులు ఉన్నారని,తెలంగాణలో ఎన్నికలు ఉన్నాయి కాబట్టి, కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు అనుకూలంగా వ్యవహరిస్తుందని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రం ప్రజల మనోభావాలను అర్థం చేసుకోకుండా కేంద్రంతో సన్నిహితంగా ఉంటున్నారని, సాగు చేసుకోవటానికి, తాగటానికి ఇబ్బంది ఉన్నప్పుడు ఆ నీళ్లనూ తెలంగాణ ప్రభుత్వం విద్యుత్



విషయంలో నీళ్లు వాడుకుంటూ నీళ్లను వృధా చేస్తుందని తెలిపారు. చంద్రబాబు నాయుడు ప్రాజెక్టుల విషయంలో, ఏ ప్రభుత్వాలు, ఏ విధంగా రైతులకు మేలు చేశాయో, ప్రజలకు చైతన్యం కలిగిస్తున్నప్పుడు, చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశ ప్రభుత్వంలో రైతులకు మేలు చేస్తే, రైతులకు అన్యాయం చేశారని దుష్ప్రచారం చేసి అధికారంలోకి వచ్చారని, ఇప్పుడు ప్రజలకు, రైతులకు ఎవరు మేలు చేశారో తెలిసిందని, రైతులకు అన్ని విధాలుగా దగా చేస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్తారని తెలియజేశారు. తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్ధన్ బాబు మాట్లాడుతూ పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలుగు రైతు నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతుల పరిస్థితి, అగమ్య గోచరంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు మద్దూరీ వీరారెడ్డి మాట్లాడుతూ కృష్ణా జలాలను పంపకము చేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల ఆంధ్రప్రదేశ్ కి నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. సాగునీరు, తాగునీరు విషయంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని, నీరు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు రాదో, తెలియని పరిస్థితిలో రైతులు ఉన్నారని,తెలంగాణలో ఎన్నికలు ఉన్నాయి కాబట్టి, కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు అనుకూలంగా వ్యవహరిస్తుందని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రం రైతుల మనోభావాలను అర్థం చేసుకోకుండా కేంద్రంతో సన్నిహితంగా ఉంటున్నారని, సాగు చేసుకోవటానికి, తాగటానికి ఇబ్బంది ఉన్నప్పుడు ఆ నీళ్లనూ తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ విషయంలో నీళ్లు వాడుకుంటూ నీళ్లను వృధా చేస్తుందని తెలిపారు. చంద్రబాబు నాయుడు ప్రాజెక్టుల విషయంలో, ఏ ప్రభుత్వాలు, ఏ విధంగా రైతులకు మేలు చేశాయో, ప్రజలకు చైతన్యం కలిగిస్తున్నప్పుడు, చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం ప్రభుత్వంలో రైతులకు మేలు చేస్తే, రైతులకు అన్యాయం చేశారని జగన్ దుష్ప్రచారం చేసి అధికారంలోకి వచ్చారని, ఇప్పుడు ప్రజలకు, రైతులకు ఎవరు మేలు చేశారో తెలిసిందని, రైతులకు అన్ని విధాలుగా దగా చేస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి రైతులు గుణపాఠం చెప్తారని తెలిపారు. తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్ధన్ బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నుండి, నీటి శాఖ మంత్రి వరకు రైతుల్లో భరోసా కల్పించలేకపోతున్నారని, గత ప్రభుత్వాల్లో రైతులకు మేలు చేస్తున్న ముఖ్యమంత్రి ఎవరు అంటే చంద్రబాబు అని ప్రతి రైతు చెబుతారని, రైతులకు వ్యతిరేకంగా పరిపాలన చేశారని చంద్రబాబుపై అనేక తప్పుడు ఆరోపణలు చెసి, జగన్ అధికారంలోకి వచ్చారని, చంద్రబాబుపై, వారి కుటుంబం పై ఆరోపణలు చేస్తున్న వైసీపీ ప్రభుత్వానికి రైతులు తిరస్కరిస్తారని పేర్కొన్నారు. తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి గుర్రం నాగ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ రైతులు ఇచ్చిన భూముల్లో పరిపాలన చేస్తూ, రైతులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు.

రైతులకు మేలు చేసిన చంద్రబాబు నాయుడుపై తప్పుడు కేసులు పెట్టి, మరల అధికారంలోకి రావాలని చూస్తున్నారని అది సాధ్యం కాదని హెచ్చరించారు. పల్నాడు జిల్లా తెలుగు రైతు కార్యదర్శి మందలపు వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు

## శరభవరం గజ్జెనపూడిలో జరిగే సామూహిక కుంకుమ పూజలని విజయవంతం చేయండి: పీఠాధిపతి నరసింహరాజు



జగ్గంపేట ప్రజా పాలన ప్రతి నిధి :కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం శరభవరం శివారు గజ్జెనపూడి లో వేంచేసియున్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి ఆలయ పీఠాధిపతి వరలక్ష్మి నరసింహరాజు 6 లక్షల రూపాయలు విలువ చేసే వెండి చీరను బహుకరించి అమ్మవారిని అలకరించారు.దేవి శరన్నవరాత్రి మహోత్సవాల్ని పురస్కరించుకుని ఈ వెండి చీరను అమ్మవారిని అలకరించడానికి బహుకరించినట్లు పీఠాధిపతి నరసింహరాజు తెలిపారు.నవరాత్రి మహోత్సవాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.శరభవరం, గజ్జెనపూడి పరిసర గ్రామాల ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటారని ఆయన మీడియాకి వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 57 సంవత్సరాలగా దేవి నవరాత్రి మహోత్సవాలు జరుపుతున్నానని అలాగే అమ్మవారి దర్శనంతో తన సొంత నిధులతో ఆలయ నిర్మాణం చేపట్టి 8 సంవత్సరాల నుండి కన్నుల పండుగగా పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.శుక్రవారం జరిగే సామూహిక కుంకుమ అర్చన పూజల్లో భారీ ఎత్తున భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ప్రసాద్ వర్మ,పద్మనాభ రాజు పాల్గొన్నారు.

# రైతులకు నీరు తక్షణం అందించాలి

## ఒమ్మి బిందుమాధవీ రఘురామ్

## మండలంలో పలు సమస్యలు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం దృష్టికి



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: జగ్గంపేట మండలంలో రైతులకు తక్షణమే నీరు అందించాలని జగ్గంపేట జడ్పీటీసీ ఒమ్మి బిందు మాధవి రఘురామ్ ఈరోజు జిల్లా ప్రజా పరిషత్ సమావేశంలో డిమాండ్ చేశారు. గండేపల్లి మండలంలో తాళ్లూరు లిఫ్ట్ సరిగా పని చేయకపోవడం వల్ల, పంపులు రిపేర్ చేసి, రెండు నూతన పైపులు వేసి కలెక్టర్ గారు ఈ మధ్యనే ప్రారంభించినా, మరల పైపులు లేచిపోవడంతో రైతులకు నీరు అందక చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఈ సంవత్సరం వర్షాలు తక్కువగా ఉండడం వలన నీరు లేక ఇబ్బంది పడుతున్నారని, తక్షణం యుద్ధ ప్రాతిపధికిన చేసి నీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈ విషయమే కలెక్టర్ కృతికా శుక్లా స్పందించి పనులు జరుగుతున్నాయని 4 లేదా 5 రోజులలో రైతులకు నీరు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈరోజు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం కాకినాడ జిల్లా ప్రజాపరిషత్ లో చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్ గారి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణు గోపాలకృష్ణ గారు, కలెక్టర్ కృతికా శుక్లా గారు, డా. బి ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాంసు శుక్లా పాల్గొన్నారు.జగ్గంపేట జగనన్న కాలనీకి భూములు ఇచ్చిన వారిలో ఇంకా నష్ట పరిహారంగా ఇవ్వవలసిన పట్టాదారులకు తక్షణం పట్టాలు ఇవ్వవలసినదిగా కలెక్టర్ గారిని కోరడం జరిగింది. జగ్గంపేట మండలం, రాజపూడి గ్రామంలోని, జగ్గంపేట జగనన్న కాలనీలో జలజీవన్ మిషన్ పథకంలో పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలని కోరారు.పైపు లైన్ వేయడానికి తీసిన గోతులు పూర్తి స్థాయిలో పూడ్చాలని,రోడ్లు, సిమెంట్ రోడ్లు కట్ చేసిన చోట మరల రోడ్లు పునరుద్ధరించాలని కాంట్రాక్టర్లకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. మండలంలో పంచాయితీ రాజ్ రోడ్లు పలు చోట్ల అద్వాన్నంగా ఉన్నాయని, వాటికి తక్షణమే మరమ్మత్తులు చేయాలని కోరారు.జగనన్న కాలనీలో నూతనంగా నిర్మించుకునే వారికి అవకాశం కల్పిస్తూ, లోన్స్ మంజూరు చేయాలని కోరడం జరిగింది.జగనన్న కాలనీలో రోడ్స్ వేయాలని, డ్రైన్స్ నిర్మించాలని కోరడం జరిగింది, జగ్గంపేట ప్రభుత్వ సి హెచ్ సి లో స్కానింగ్ మిషన్ 9 నెలలకు పైగా పనిచేయడం లేదని పేదలు ఇబ్బంది పడుతున్నారని, ఆర్థికంగా నష్టపోతున్నారని సభ దృష్టికి తీసుకు వచ్చారు. ఈ సి హెచ్ సి లో కనీసం ఫాన్స్ లేక ఇబ్బంది పడుతున్నారని, స్లాబ్ లీక్ అయి కరంటు షార్ట్ సర్క్యూట్ అవుతుందని తెలియజేసి, స్టాండ్ ఫాన్స్, వాల్ ఫ్యాన్స్ ఏర్పాటు చేయాలని కోరారు. జగ్గంపేట పట్టణం ముంపుకు గురౌతుందని, దానికి కారణమైన వీరమ్మ చెరువు కాలువ పూడిక తీసి, కాలువకు ఇరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మాణం చేయాలని, కాలువ మీద వెడల్పు తగ్గించి నిర్మించిన డ్రైన్ తొలగించాలని కోరారు.రాజపూడి - మన్యంవారిపాలెం రోడ్డుకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని కోరారు. పెద్దాపురం - జె తిమ్మాపురం రోడ్డు అద్వాన్న స్థితిని, సామర్లకోట - కాకినాడ రోడ్డు అద్వన్న స్థితిని సభకు తెలియజేసి త్వరితగతిన పనులు ప్రారంభించాలని కోరారు. రామవరం నుండి రాజుపాలెం రోడ్డు త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

## వివాహిత మహిళ లావణ్య అదృశ్యం



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి అక్టోబర్ 16:విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం కె నగరంపాలెంలో వివాహిత మహిళా బుత్తల లావణ్య అదృశ్యం,భర్త జ్యోతిస్వరూప్ కులం చెట్టు బలిజి నివాసం గంగడపలెం గ్రామం కే నగరంపలెం పంచాయితీ భీమిలి మండలం,రంగు తెలుపు ఏత్తు 5.6 అంగుళాలు కని పించడం లేదు అని అదృశ్య మహిళ తల్లి రమణమ్మ 40 వయస్సు కనిపించడం లేదు అని తేదీ 16/10/2023 సోమవారం మధ్యాహ్నం రెండు,మూడు ప్రాంతం నుంచి కనిపించడం లేదూ అని భీమిలి పోలీస్ స్టేషన్ నందు కంప్లీట్ ఇచ్చారు దని నిమిత్తం దర్యాప్తు చేస్తున్నారు అని భీమిలి పోలీస్ స్టేషన్ వారు వెల్లడించారు.

## చంద్రబాబు ఆరోగ్యంతో ఉండాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించిన ముద్దరబోయిన



నూజివీడు, అక్టోబర్ 17, ప్రజాపాలన ప్రతినిధి: చంద్రబాబు నాయుడు ఆరోగ్యంతో ఉండాలని కోరుతూ నూజివీడు నియోజకవర్గ టిడిపి ఇంచార్జీ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు నూజివీడు పట్టణంలోని శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూజివీడు పట్టణ ఫ్లోర్ లీడర్ చెరుకూరి దుర్గాప్రసాద్, పట్టణ పార్టీ అధ్యక్షులు మలిసేట్టి జగదీష్, ప్రధాన కార్యదర్శి పల్లి నాగరాజు, టిడిపి నాయకులు వల్లభనేని లక్ష్మణ చౌదరి, యార్లగడ్డ ప్రసాద్, వేములపల్లి శ్రీనివాసరావు, నల్లగట్ల నాగమణి, తలపంటి రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యానికి రక్ష.., జగనన్న ఆరోగ్య సురక్ష: వైసిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్



వేటపాలెం, అక్టోబర్ 17, ప్రజాపాలన : ప్రజల ఆరోగ్యానికి రక్ష జగనన్న ఆరోగ్య సురక్ష అని, వైఎస్సార్ సిపి చీరాల నియోజక వర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ అన్నారు.వేటపాలెం మండలం దేశాయి పేట-1సచివాలయ పరిధిలో,జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో,వైసిపి చీరాల ఇంచార్జీ కరణం వెంకటేష్ పాల్గొని, వైద్యశిబిర ఏర్పాట్లను పరిశీలించి, వైద్యసేవల వివరాలు అడిగి తెలుసు కున్నారు.ఈ సందర్భంగా వైసిపి ఇన్చార్జి వెంకటేష్ మాట్లాడుతూ, రూపాయి ఖర్చు లేకుండా,పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని,ప్రారంభించిన జగనన్న ఆరో గ్య సురక్షను,ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో వేటపాలెం ఎంపీడీఓ రూతమ్మ, వైసిపి వేటపాలెం మం డలం అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు, జేసీఎస్ మండలఇంచార్జీ లేళ్ల శ్రీధర్, దంతం హనుమంతు, కట్టా గంగయ్య, కట్టా జార్జ్ సామ్యేల్, అందే కృష్ణ, ఖాదర్, పృథ్వి చంద్రమోహన్, ఆవుల అశోక్, జిడుగు మస్తాన్, పృథ్వి వెంకటేశ్వర్లు, హౌలీ, సచివాలయ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మోక్షానికి భక్తి ఒక మార్గం.- ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచ కులు శ్రీ కృష్ణానంద



వేటపాలెం, అక్టోబర్ 17, ప్రజాపాలన : మోక్షం పొందుటకు, భక్తి అనే మెట్లు ఎక్కుతూ, ఆ యొక్క స్థితికి, చేరటం అనేదే భక్తి మార్గం అని, ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచకులు శ్రీ కృష్ణానంద అన్నారు. వేటపాలెం మండలం కొత్తపాలెం రోడ్లో గల దత్తక్షేత్రం నందు, దేవీ నవరాత్రుల్లో భాగంగా, ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచకులు శ్రీ కృష్ణానంద చే ఆధ్యాత్మిక ప్రవచనం జరిగింది.శ్రీ కృష్ణానంద ప్రసంగిస్తూ, దేవాలయంలో స్వామి వారి దర్శనానికి ఆలయ మెట్లు ఎక్కి, స్వామి వద్దకు చేరుకొని, స్వామి దర్శనం పొందుతామని, అదేవిధంగా మోక్షం పొందుటకు, భక్తి అనే మెట్లు ఎక్కుతూ, ఆ యొక్క స్థితికి, చేరటం అనేదే భక్తి మార్గం అని అన్నారు. వారు దత్తక్షేత్రం నందలి శ్రీ దత్తా త్రేయ స్వామి వారి ఆశీస్సులు పొంది, తదుపరి క్షేత్రం నందు గల పంచదత్తులు, ఉపవనం, ఇతర ఉప ఆలయాలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కన్వీనర్ కె. ప్రమీలాదేవి, అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు, దత్త బృందం చంద్ర, రాజేశ్వరి, కన్నయ్య తదితరులు స్వామి ని ఘనంగా సత్కరించి, చందన తాంబూలం అందజేశారు.

# మాలలను అణిచివేస్తున్న రాజకీయ పార్టీలకు రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతాం

### గోళ్ళ అరుణ్ కుమార్ మాల మహానాడు జాతీయ అధ్యక్షులు



పల్నాడు జిల్లా. సత్తెనపల్లి. అక్టోబర్ 17 (ప్రజాపాలన ప్రతినిధి.) పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణమునకు విచ్చేసిన మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్ కుమార్ సత్తెనపల్లి నియోజకవర్గ అధ్యక్షులు గుంటూరు ఆశీర్వాదం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాలలు ఉద్యమాలకు పురిటిగడ్డ పలనాడు జిల్లా మాల కన్నమ్మ దాసు సైనికాధ్యక్షుడిగా చేసి వేల ప్రత్యర్థులను వంటి చేత్తో మట్టి కరిపించిన పల్నాడు గడ్డపై నుండి మాలల పోరుగర్జన ఏర్పాటు చేసి అన్ని రాజకీయ పార్టీలలో ఉన్న మాలలను ఏకం చేస్తామని కాలం చెల్లిన ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపి అన్నదమ్ములుగా ఉన్న మాల మాదిగల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్న అన్ని రాజకీయ పార్టీలకు తగిన బుద్ధి చెప్పే విధంగా పల్నాడు జిల్లా నుండి పోరుగర్జన మొదలు పెడతామని ప్రధానంగా సత్తనపల్లి నియోజకవర్గంలో మాలలపై దాడులు చేస్తూ అక్రమ కేసులు బనాయిస్తూ తిరిగి మాలలు చేతే ఇబ్బంది పెట్టే ప్రయత్నాలు ప్రభుత్వ మానుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి అంబేద్కర్ గారి 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేస్తూ ఆయన స్ఫూర్తితో వేము మా పార్టీ ఆదర్శంగా ముందుకెళుతున్నామని చెప్తా ఉంటే ఈ నియోజకవర్గంలో మాత్రం మంత్రి అంబటి రాంబాబు నా పర్మిషన్ లేకుండా అంబేద్కర్ గారి విగ్రహాలు ఎలా ఏర్పాటు చేస్తారంటూ హుకుం జారీ చేయటం అతని అహంభావానికి నిదర్శనమని దేశవ్యాప్తంగా జిఎస్టి అమలు అవుతుంటే ఇక్కడ మాత్రం ఏ ఎస్ టి అంబటి సేల్స్ టాక్స్ అమలవుతుందని ఒక్క మాల సామాజిక వర్గం మాత్రమే కాకుండా నియోజకవర్గంలో దళితులు మైనార్టీలను తను బానిసలుగా వ్యవహరిస్తూ అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని మిగిలిన కులాలు ఓట్లు వేసి గెలిపిస్తే రెడ్డి సామాజిక వర్గం దగ్గర నుండి మైనారిటీలకు పదవులు లేకుండా బీసీలను ఈ ప్రాంతంలో పెత్తనం చేయనీయకుండా ఆర్థిక మూలాలపై దెబ్బతీయటం నీ సొంత సామాజిక వర్గం ను జనసేన పార్టీ పేరుతో వేధింపులకు గురి చేయటం ఇలా చూస్తే మాల కులానికి చెందిన ప్రభుదాస్ ను తన కుటుంబంలో జరిగిన చిన్న వివాదాన్ని అడ్డం పెట్టుకొని అక్రమ కేసిన బనాయించి జైలు పాలు చేయడం తగదని కచ్చితంగా ఓట్లు వేసి గెలిపించిన అన్ని సామాజిక వర్గాల ప్రజల పక్షాన వారి సమస్యల పక్షాన మాల మహానాడు పనిచేస్తుందని తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు ..ఈ సమావేశంలో మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు గోదా జాన్ పాల్ గుంటూరు జిల్లా అధ్యక్షులు ధార హేమా ప్రసాద్ జిల్లా ఉపాధ్యక్షులు పల్నాడు కొండ్రు విజయ్ సత్తెనపల్లి పట్టణ అధ్యక్షులు కూచిపూడి జాన్ బాబు ఉద్యోగ సంఘాల అధ్యక్షులు మాలే మరియదాసు, నరసరావుపేట నియోజకవర్గ యూత్ అధ్యక్షులు సేవ సామేలు, సేవ చంద్ర దొడ్డ సాగర్, మేడికొండ సునీల్, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు .

## చంద్రబాబు ఆరోగ్యంపై వైసీపీ కుట్ర



భీమవరం, అక్టోబర్ 17 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టుపై భీమవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్, జిల్లా పార్టీ అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాబుతో నేను కరపత్రాల పంపిణీ కార్యక్రమం మంగళవారం భీమవరం పట్టణ 7 వ వార్డు బి.వి.రాజు కాలనీలో పట్టణ టిడిపి అధ్యక్షుడు ఇందుకూరి సుబ్రహ్మణ్యంరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ చంద్రబాబును అక్రమంగా అరెస్టుచేసి జైలులో ఉంచి ఆయన ఆరోగ్య బలహీన పరచాలని వైసిపి కుట్ర చేస్తుందని విమర్శించారు. రాష్ట్ర కార్యదర్శులు కోళ్ల నాగేశ్వరరావు, వెంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ కేసులనుండి న్యాయస్థానాలలో త్వరలో న్యాయం లభిస్తుందని జగన్ ముఖ్యమంత్రిగా ప్రభుత్వ ఖజానాను దివాలా తీయించాడని విమర్శించారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఇందుకురి సుబ్రహ్మణ్యరాజు, పార్టీ నాయకులు సయ్యద్ నసీమబేగం, ఎండి షబీనా, గంధం రాధ, ఎద్దు యేసుపాదం, మెంటే గోపి, మద్దుల రాము, చల్లబోయిన సుబ్బారావు, చెల్లబోయిన గోవింద్, వాసర్ల ప్రభాకర్, లంకి చిన్ని, విజ్జురోతు రాఘవులు, నేదునూరి గంగాధర్, దొంగ వెంకటేశ్వరరావు, యలమంచిలి శ్రీనివాస్, కంభంపాటి బాబ్జి, నల్లం గంగాధర్, బొక్కా చంద్రమోహన్, పాల వెంకటరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్యమే లక్ష్యం..

### ప్రతి ఒక్క పేదోడికి సైతం మెరుగైన వైద్యం అందించడమే ధ్యేయం. వైయస్సార్సీపి చీరాల నియోజకవర్గ ఇంచార్జ్ కరణం వెంకటేష్ బాబు



చీరాల, అక్టోబర్ 17, ప్రజాపాలన : ప్రజా ఆరోగ్యమే లక్ష్యంగా, ప్రతి ఒక్క పేదవాడికి సైతం, మెరుగైన వైద్యం అందించడమే ధ్యేయంగా, ప్రవేశపెట్టిన అత్యద్భుతమైన ఆరోగ్యపథకం, జగనన్న ఆరోగ్య సురక్ష అని, వైఎస్సార్ సిపి చీరాల నియోజక వర్గ ఇంచార్జీ కరణం వెంకటేష్ అన్నారు. చీరాల మండలం గాంధీనగర్ లో జరిగిన, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో, ముఖ్య అతిధిగా వైసిపి చీరాల ఇంచార్జీ కరణం. వెంకటేష్ పాల్గొన్నారు.వైద్య శిబిరంలో అందజేస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. తొలుత ముఖ్యఅతిథిగా హాజరైన ఇన్చార్జి వెంకటేష్ కు, స్థానిక నేతలు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నేతాజీ, వైసిపి చీరాల మండల అధ్యక్షులు ఆసాది అంకాళ రెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి, చీరాల మండలం జేసీఎస్ ఇంచార్జీ బుర్ల సాంబశివరావు, మాజీ వైస్ ఎంపీపీ నాదెండ్ల కోటేశ్వర రావు, జిల్లా కార్యదర్శి బండారు శివపార్వతి, చిన్ని లీలాధర్, వలివేటి రాము, చారుగుళ్ళ గురుప్రసాద్, నేరేళ్ల చంద్రశేఖరరావు, ఊటుకూరి కృష్ణమోహన్, ఇడపలపాటి మురళి, వలివేటి సతీష్, నూనె వెంకట సుబ్బయ్య, బోలిశెట్టి రమేష్, గుంటూరు రామ్మోహన్రావు, కోకి పద్మావతి, ఆసాది సుబ్బారెడ్డి, బక్కా చిన అద్దంకి రెడ్డి, బక్కా శివప్రసాద్ రెడ్డి, ముచ్చు దేవేంద్ర, బక్కా బాబు, బక్కా శివనాగులరెడ్డి, శీలం వెంకటేశ్వర మ్మ, గుంటూరు వెంకట సుబ్బారావు, పర్వతనేని శ్రీను, బుర్ల మురళి, సచివాలయసిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. చీరాల మున్సిపల్ పరిధిలోని, పాపరాజుతోట పీహెచ్సి పరిధి, ఏఆర్ఎం హైస్కూల్లో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో, వైఎ స్సార్ సిపి చీరాల ఇంచార్జీ కరణం వెంకటేష్ పాల్గొని, వైద్యశిబిర ఏర్పాట్లను పరిశీలించి,జగనన్నఆరోగ్యసురక్ష బ్రోచర్ లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, మునిసిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి, డి.ఇ. ఏసయ్య, మల్లెల లలిత రాజశేఖర్, షేక్ మహిమూద్, కంపా అరుణ్, యాతం మేరీబాబు, యాతం క్రాంతి, దామర్ల శివయ్య, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అనాధ వృద్ధాశ్రమానికి బియ్యం నిత్యావసరాల అందజేత



చీరాల, అక్టోబర్ 17, ప్రజాపాలన : చీరాల ఎన్.ఆర్.అండ్ పి.ఎం.హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్, నిరంతరం కొనసాగిస్తున్న సేవా కార్య క్రమాలలో భాగంగా, అసోసియేషన్ సభ్యులు మామిడాల. శ్రీనివాసరావు కుమారుడు సాయి మణి ప్రదీప్ పెళ్ళిరోజు సందర్భంగా, శ్రీనివాస రావు ఆర్థిక సహకారంతో, దండుబాట లోని కోటయ్య అనాధ వృద్ధాశ్రమానికి, 26 కేజిల బియ్యం బస్తా, నిత్యావసరాలను అందజేశారు.శ్రీనివాసరావుకు పుష్పగుచ్ఛం యిచ్చి, అసోసియేషన్ సభ్యులు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో అమరా వీరాంజనేయులు, పోలుదా సు రామకృష్ణ, మామిడాల శ్రీనివాసరావు, వలివేటి మురళీ కృష్ణ, దేగల తిరుపతిరావు, సుభాషిణి, చారుగుళ్ళ ప్రసాద్, చింతా రమేష్, చల పతి, దరియా సాహెబ్, నాగేశ్వరరావు, యం.యస్, బాలగంగాధరరావు, అప్పారావు, వాకర్స్, ఆశ్రమ నిర్వాహకులు శ్యామ్ పాల్గొన్నారు.

## బాబు కోసం మేము సైతం కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేతంగిరాల సౌమ్య



నందిగామ అక్టోబర్ 17 ప్రజాపాలన ప్రతినిధి నారా చంద్రబాబు నాయుడుని అరెస్ట్ చేసిన నేపథ్యంలో రా ష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న నిరసన కార్యక్రమాల్లో భా గంగా బాబు కోసం మేము సైతం అనే నినాదంతో ప ట్టణంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్త లు 7వ వార్డులో తిరుగుతూ చంద్రబాబు నాయుడు ని అరెస్టు అక్రమం అని తెలియజేశారు ఈ కార్యక్ర మంలో భాగంగా తెలుగుదేశం పార్టీ జెండాలు చేత భూని కరపత్రాలు రూపంలో ప్రజలకు పంచుతూ నిర సన తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెదేపా పట్టణ నాయకులు అధ్యక్షులు ఏచూరి రాము కత్తురోజు శ్రీని వాసచారి కోట రాజు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ఎమ్మెల్యే గా పులివర్తి నాని గారిని ఒక్కసారి గెలిపించండి



పాకాల, అక్టోబర్ 17 (ప్రజాపాలన న్యూస్):మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమంగా అరెస్టు చేశారని. అక్రమ అరెస్టుకు నిరసనగా "బాబుతో నేను" అనే కరపత్రాలను చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ ప్రతి పల్లెలో, ప్రతి వాడలో ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. మంగళవారం సాయంత్రం పాకాల మండలం పంటపల్లి పంచాయతీ లో పులివర్తి వినీల్ పర్యటించారు. ముందుగా తమ గ్రామానికి వచ్చిన పులివర్తి వినీల్ కు కార్యకర్తలు అభిమానులు ఆహ్వానం పలికారు. మహిళలు, హారతులతో ఘన స్వాగతం పలికారు. వినీల్ కరపత్రాలను పంచుతూ చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని, కక్షపూరితమైన రాజకీయ కోణంతో ముడిపడి ఉందని, లోకేష్ బాబు పై కూడా అక్రమ కేసులు బనాయించారని, ఎదురులేని మూర?పు పరిపాలన చేయాలని వైసిపి చూస్తున్నట్లు వినీల్ అన్నారు. అంతేకాకుండా ఇప్పటివరకు ఎటువంటి ఆధారాలను సిఐడి అధికారులు పొందుపరచలేదని వీటన్నిటికీ 2024లో టిడిపి ఎమ్మెల్యే గా గెలిపించుకుంటాం. చంద్రగిరి నియోజకవర్గానికి సమర్థవంతమైన నాయకుడు పులివర్తి నాని....నానికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వినీల్ కోరారు. వాడవాడలలో తిరుగుతూ సమస్యలు తెలుసుకుంటూ భరోసా కల్పిస్తూ ముందుకు సాగుతున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు,మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం


బుధవారం 18,అక్టోబరు 2023

## ఉపకులం వేరైనందుకే ఇంత ఉక్రోషమా?

ఈ భూమిపై ఉద్భవించిన సమస్త జీవకోటి కాలానుగుణంగా మరణించక తప్పదు. ఎంతో శాస్త్ర సాంకేతికను అభివృద్ధి చేసిన మానవుడు సైతం చావును తప్పించుకోలేడు. మరణానికి కుల, మత, ప్రాంత, వర్ణ, వర్గ, లింగ భేదాలు ఉండవు. యుద్ధాల్లో కూడా మరణించిన వ్యక్తులపై ద్వేషం చిమ్మిన సందర్భాలు మనకు చరిత్రలో కనపడవు. రిజర్వేషన్ల వర్గీకరణ పట్ల గద్దర్ సమన్యాయం పాటించలేదనే నెపం మోపుతూ కృపాకర్ వ్యాసం మొత్తం కొనసాగింది. మాల ద్వేషం, ఈర్ష్య, చంచల స్వభావం వ్యాసంలో కొట్టొచ్చినట్లు కనబడింది. మొదటిపేరాలో గద్దర్‌ను సాంస్కృతిక రంగంలో గొప్పవారి సరసన చేర్చుతూనే, రెండవ పేరా నుండి ద్వేషపూరిత దాడి సాగింది. మాల కులస్తుడైన గద్దర్ వర్గీకరణ అంశంలో మందకృష్ణ, వంగపల్లితో కలసి నడిచిన విషయం, ప్రతిఫలంగా మాల కులం నుండి వెలివేతకు గురైన విషయం కృపాకర్‌కు తెలియదనుకోవడం లేదు. ఎందుకంటే ఎమ్మార్పీయస్ వ్యవస్థాపకుల్లో కృపాకర్ ఒకడు. వర్గీకరణ విషయంలో సమధర్మం పాటించడానికి గద్దర్ వడ్డించే స్థానంలో లేడనే విషయం కూడా కృపాకర్‌కు తెలుసు. ఇతరులు రాసిన పాటలు గద్దర్ తన ఖాతాలో వేసుకున్నాడన్నాడన్నది సరికాదు. గద్దర్ పాడడం వల్లనే ఆ పాటలకు గుర్తింపు వచ్చింది. ఎర్రజెండా గద్దర్‌కు ఉతకర్రయ్యింది అనడం కన్నా ఊపిరిగా చేసుకున్నాడనేది నిజం. పీపుల్స్‌వార్‌లో గద్దర్‌కే ఎక్కువ కీర్తి రావడంలో, కోట్లాది మంది హృదయలలో చోటు సంపాదించుకోవడంలో ఆయన అంకితభావం, శ్రమ లేదనుకోవడం ఓర్వలేనితనమే. గద్దర్, తాను పీపుల్స్‌వార్ పార్టీలో లేనంటే అతని కీర్తి పోతుందనేది ఒక అపోహ. అండర్‌గ్రౌండ్‌లో పనిచేసే పార్టీలు, వ్యక్తులు ఎలా మెసలుకోవాలో కృపాకర్‌కు తెలియకపోదు. గద్దర్ మరణంతో మావోయిస్టు పార్టీ ఒక మాజీ సహచరుణ్ణి కోల్పోయామన్నది కానీ, ఒక విప్లవ ద్రోహి మరణించాడని అనలేదు. విప్లవ సిద్ధాంతాన్ని గద్దర్ తన వ్యక్తిగత ఇమేజ్ కోసం వాడుకున్న సందర్భం లేదు. ఎర్రజెండాను, బులుగు జెండాలను అనేకమంది ఎత్తుకుంటారు వదిలేస్తారు. గద్దర్ ఎర్రజెండాను వదిలేసాడా లేక ఎర్రజెండా బహిష్కరించిందా అనేది కాదు ఇక్కడ, మాలవాడికి మరణంలో అంతటి జనాదరణ చూసి ఓర్వలేకనే కృపాకర్ మాదిగ ఆక్రోశమంతా. గద్దర్‌ను చంపివేయాలని రాజ్యం బుల్లెట్ల వర్షం కురిపిస్తే, ఒక బుల్లెట్టును శరీరంలో దాచుకొని బతికి, మరణానంతరం అదే రాజ్యం, అవే బుల్లెట్లు గాలిలోకి పేల్చి మోకరిల్లిన అరుదైన సన్నివేశం కేవలం గద్దర్ జీవితంలోనే చూడగలం. అందుకే మాదిగలకు ఇంత ఈర్ష్య. గద్దర్–పీపుల్స్‌వార్ పరస్పరం ఆరోపణలు చేసుకోనపుడు ఎవరికెందుకు క్షమాపణలు చెప్పాలి? ఎర్రజెండా, బులుగు జెండాలలో దేనిలోనూ లేడని అన్నప్పుడు ఆయన గుడులకో మరెక్కడికో తిరిగితే మీకేం నొప్పి? జై బహుజన అంటూనే గుళ్ళు తిరిగే మాదిగ నేతలు మీకు కనపడరు. అతివాద, వామపక్ష ఉద్యమాల్లో పనిచేసిన చాలామంది రాజ్యహింస నుండి రక్షణ కోసం మలిదశ తెలంగాణ ఉద్యమంలో చేరిన విషయం కాదనలేని సత్యం. ఎందరో ఎనలేని సంపద కూడా పోగేసుకున్నారు. కానీ గద్దర్ అలా కాదు. ఉద్యమం పేరుతో చిల్లిగవ్వ కూడా కూడబెట్టుకోలేదని విషయం దగ్గరగా చూసినవారికి తెలుస్తుంది. తెలంగాణ ఉద్యమంలో ఆయన అందరికంటే ముందువరసలో ఉన్నాడు. హన్మకొండలో 1997లో తెలంగాణ జనసభ నిర్వహించిన సభలోనూ ముందే ఉన్నాడు, తర్వాతనే తెలంగాణ కోసం అనేక సంఘాలు, పార్టీలు పుట్టుకొచ్చినాయి. గద్దర్ సంస్మరణ సభలపై కూడా ఈర్ష్యేనా? మాలలు అధిక సంఖ్యలో ఉంటే తప్పా, ఇదెక్కడి వాదన? వర్గీకరణను స్వాగతించిన మాలలున్నారు, వ్యతిరేకించిన మాదిగలు కూడా ఉన్నారనే విషయపరిజ్ఞానం లేని అవివేకుడనుకోవాలా కృపాకర్‌ను? గద్దర్‌పైనే కాదు, తెలంగాణ యువకవి, గాయకుడు వేద సాయిచంద్ విషయంలోనూ మాదిగలు రాసిన వ్యాసాలు, సోషల్ మీడియాలో ట్రోల్స్ చూసి మరణంలో కూడా మాదిగలు మాలలపై ఎంత ద్వేషపూరితంగా ఉంటారనేది సమాజమంతా గమనించింది. సాయిచంద్‌ది వామపక్ష ఉద్యమ నేపథ్యం కలిగిన కుటుంబం. తన గానంతో తెలంగాణ ఉద్యమంలో లక్షలాదిమందిని ఉర్రూతలూగించాడు. రాష్ట్రం ఏర్పాటైన తదుపరి కేసీఆర్ అనేకమంది ఉద్యమకారులకు ప్రభుత్వంలో స్థానం కల్పించాడు. ఎనిమిదేళ్ళ తరవాతే సాయిచంద్‌ను గిడ్డంగుల సంస్థ చైర్మన్‌గా ప్రభుత్వం నియమించింది. అలా నామినేట్ చేసిన 50 మందిలో ఆయనొకరు. అది ఉద్యమ సమయంలో సాయిచంద్ కృషికి ప్రతిఫలమే. 39 ఏళ్ళ వయసులోనే సాయిచంద్ అకాలమరణం చెందడం తెలుగువారినందరినీ కలచివేసింది. రెండు రాష్ట్రాల్లోని పార్టీలు, సంస్థలు, సంఘాలు తమ సంతాపాన్ని ప్రకటించాయి. కానీ మాదిగ శ్రేణులు మాత్రం సాయిచంద్, గద్దర్ అకాలమరణ సందర్భంలోనూ ఇద్దరిపైనా విద్వేషపూరితంతో రాసిన వ్యాసాలు, ట్రోల్స్ చేశాయి. గద్దర్ తన పాటలతో అనేకమందిని అడవులకు పంపి తన పిల్లలను మాత్రం అమెరికా పంపినాడని ట్రోల్ చేశారు. సాయిచంద్ దొరలబానిస అని, గడీల కావలికాడు అని, అక్షరాలు అమ్ముకుని పదవి పొందాడని, బహుజన సమాజానికి ఉపకరించనివాడంటూ వ్యాసాలు రాశారు, ట్రోల్స్ చేశారు. కానీ, తెలంగాణ ఉద్యమంలో పాల్గొని రెండుసార్లు ఎమ్మెల్యే టికెట్ పొంది, రెండు పర్యాయాలు ఎస్సీ కార్పొరేషన్ పదవి అనుభవించి, గడువు ముగియగానే మరో పార్టీలోకి జంప్ అయిన తమవాడి గురించి మాదిగలు మాట్లాడరు. కులానికి మూలమైన హిందూమత పునాదిగా నడుస్తున్న బీజేపీ అగ్రనేతకు లక్షలాదిమంది ప్రజలముందు కాళ్లుమొక్కి మాదిగల ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టి, కర్ణాటక ఎన్నికల్లో బహిరంగంగా మద్దతు తెలిపిన తమ నాయకుడి అనైతిక కార్యకలాపాలు వీరికి కనబడవు. గ్రేహౌండ్స్ అధికారిగా తెలంగాణలో కోవర్టు ఆపరేషన్లతో బూటకపు ఎన్‌కౌంటర్లు చేసి మావోయిస్టు అగ్రనేతలను మట్టుపెట్టినాడని పౌరహక్కుల సంఘాలు గగ్గోలుపెట్టిన ఓ మాజీ పోలీసు అధికారి, ఎనిమిదేళ్లు కేసీఆర్ సేవలో తరించడం మాదిగలకు పట్టదు. ఆ మాజీ పోలీసు అధికారితో వేదికలు పంచుకొంటూ, చీకటి కౌగిలింతలతో పరవశం పొందే విరసం మేధావి కూడా వీరి కళ్లకు కనపడడు. వైయస్ రాజశేఖర రెడ్డి పాదయాత్ర పేరుతో ప్రజాసంఘాలను మట్టుపెట్టిండు అని కాలికి గజ్జెకట్టుకొని పాటలు పాడి ఊరూరా ప్రచారం చేసి, చివరకు కాసులకు కక్కుర్తిపడి వైస్ షర్మిల పంచన చేరి, ఇటీవలే పదవుల కోసం మళ్ళీ పార్టీ మార్చిన ఓ పాటగాడిని వీరేమీ అనరు. ఉస్మానియా దరువు ఒకటి కాషాయ పార్టీ కండువా కప్పుకున్నా వీరికి పట్టదు. ఎందుకంటే వీరంతా తమ వర్గంవారు కాబట్టి. బిళ్ల బంట్రోత్ డ్రెస్సు వేసుకొని అట్టకిరీటాలు ధరించి థర్మాకోల్ గద పట్టుకొని పాత షిఫాన్ చీర నెత్తికి చుట్టుకొని రాష్ట్రమంతా తిరుగుతూ, లేని రాజ్యాన్ని పాలించిన రాజులు మా పూర్వీకులనీ, మేము మహారాజులమని బీరాలు పలికే వ్యక్తి కూడా సాయిచంద్ మరణంపై వ్యంగ్యంగా వ్యాఖ్యానించాడు. మాదిగ నాయకులూ, మేధావులు ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారు? కేంద్రప్రభుత్వం వర్గీకరణకు కంకణం కట్టుకుంటే ఆపే శక్తి ఎవరికీ లేదనే విషయం గ్రహించనంత అవివేకులా వీరు? ఇలా ఒక కులం వ్యక్తుల మరణంపై విద్వేషం చిమ్ముతూ తమ కుల ఉద్యమ అస్తిత్వాన్ని చాటుకోవడానికి ప్రయత్నించడం పైశాచికానందమే. 'కులం పునాదుల మీద ఒక జాతిని, నీతిని నిర్మించలేరు' అన్న బాబాసాహెబ్ అంబేద్కర్ మాటలు ఇక్కడ ఉటంకించవలసిన సందర్భమే!

# సామాజిక స్పర్శ - అస్మదీయం

'అస్మదీయం' కవితా సంపుటి సమీక్షకు ముందు కవయిత్రి అస్మతున్నీస గారి గురించి రెండు మాటలు : ఒక సాధారణ మధ్యతరగతి ముస్లిం కుటుంబంలో జన్మించిన మహిళ, సహజంగానే మతం, కుటుంబం, సమాజం గీసిన వలయంలో పుట్టి పెరిగినా చివరికి, తానే అక్షరం చేతబట్టి ఆధునిక నాగరిక ప్రపంచంలోకి అడుగు పెట్టారు. ఇటీవల అంతర్జాతీయ సంస్థ 'పద్మభూషణ్ గుఱ్ఱం జాషువా స్మారక కళాపరిషత్' ఆధ్వర్యంలో విజయవాడలో జరిగిన జాషువా జయంతి వేడుకల్లో రచయిత్రి అప్పుడే నాకు పరిచయం అయ్యారు. వీరు రాసిన 'అస్మదీయం' పుస్తకం చదువుతూ సమీక్ష రాయాలనుకున్నా, అదే ఈ ప్రయత్నం :మత విశ్వాసాలున్న కుటుంబంలో మహిళలు సహజంగా స్వేచ్ఛ, విద్య, హక్కులకు దూరంగానే ఉంటారు, కుటుంబంతో పోరాడి, నిలదొక్కుకుని, కవులు, రచయిత్రులు గా మారి, ఈ వ్యవస్థపై తమ అనుభవాలను, అక్షర స్వరాలుగా వినిపిస్తున్నారు, వారిలో అస్మతున్నిసా ముఖ్యులు. కవిత్వం అంటేనే వస్తు శిల్ప నియమాలెన్నో ఉంటాయి, వర్తమాన కవులు రచయితల ప్రారంభ దశను పరిశీలిస్తే కొంత సడలింపు అవసరం, ఇప్పుడే అక్షరం నడక నేర్చి అనుభవాలను మూటగట్టుకొని వర్ధమాన సమాజ వికృత చేష్టలను గమనిస్తూనే, వచ్చే మానసిక సంఘర్షణల ఫలితమే కవిత్వం రాయటం కాబట్టి 'అస్మదీయం' అందులో భాగమే. ఇక కవిత్వంలోకి వెళితే కవయిత్రి (కవి) తన కవిత్వంలో 'ఓ కవి నీ వెటువైపు ' అంటూ సమాజంలో అనేక ఆకృత్యాలు అమానవీయ ఘటనలెన్నో జరుగుతుంటే ఓ కవి నీ మార్గం ఎటు అని ప్రశ్నిస్తూ కవిగా తాను ఎటువైపో తన అంతరంగాన్ని తెలియజేశారు, ఇక నాన్న గురించి కొన్ని కవితల్లో తనకున్న అనుబంధాన్ని సుదీర్ఘంగా వ్యక్తపరిచారు, 'నాన్నే ప్రపంచం ' అంటూ యువరాణిగా పెంచాడు సైనికుడిలా మిగిలిలాడు/ మనిద్దరం మళ్ళీ పుడదాం/ అమ్మగా నేను నా బిడ్డగా నీవు ఇలా ఎన్నో తన బాల్యం నుండి నాన్నతో పెనవేసుకున్న బంధాన్ని ప్రతి దశలోనూ గుర్తు చేసుకుంటూ కవిత్వమంతా నాన్నమయం చేస్తున్నారు. సమాజంలో అనేక అంశాలపై కూడా స్పందించారు మరి ముఖ్యంగా నాన్న తర్వాత ప్రేమ శృంగారం, ఎడబాటు, వంచన వంటి అంశాల గురించి కొన్ని కవితలు రాస్తూ కొన్ని సందర్భాల్లో తాను కవయిత్రి అనే మాట మరచి కలం పట్టిన స్వతంత్ర కవిగా ఆమె శృంగార భరిత సన్నివేశాలను కూడా స్వేచ్ఛగా రాశారు, అస్మతున్నిసా తన ఆలోచనలను భావాలను ఎక్కడా బంధించలేదు. నాలో నేను కవిత లో అజ్ఞాన తిమిర సమరానికి ఆది గురువులం / 'దూరంలో దగ్గర' లో వంచనకు గురైన ప్రేయసిగా నాకై నిరీక్షించావు, సుఖాలను పొందావు, చివరికిలా తోసేశావు /నాలో నువ్వున్నావు /మరి నీలో నేనెక్కడ? అంటారు, 'నా మదిలో పదిలం' లో ప్రకృతి నేనా నేనే ప్రకృతా / తమకానంద భరితం /మనో ప్రపంచం మరో ప్రపంచం పిలుస్తూ.. మరో అందమైన కవిత 'మది మురిసిన క్షణంలో' ఆమె గురించిన శృంగార వర్ణన అద్భుతం, నడక నుండి మొదలెట్టి ఆమె రూపం, శిల్పం, మేనిఛాయ నుండి అధరాలు, కంఠం దాకా చీరంచు బరువంటు, కుచద్వయం అలాగే కుచ్చిళ్లతో పరవళ్ళు తాకుతూ బిళ్లేదో గుచ్చినట్లు, శరీర సౌష్టవం చూస్తూనే నాకళ్ళు ఇలా ..అంటారు, విరహ వేదనతో కొత్త దంపతుల క్రీడావనం అంటూ మన్మథ సామ్రాజ్య రంగస్థలం తామసికి విశిష్టుడ వయ్యావు, మోసం చేసిన మగాడిపై రాసిన కవిత అరుణోదయం లో మగాడివేగా /మగాడివనుకోలేదు చిదిమేశావు/ భావంగా నిలిచావు అనుకుంటే భారంగా / శోకాన్నే శేషంగా మిగిల్చావు అని అంటుంది ఓ భగ్న ప్రేయసిగా, మరో కవితలో పసిదాన్నై పోవాలని /నన్ను విడిపోకు నేస్తం అంటూ ప్రేయసిని మోసగించిన ప్రేమికుడితో చెబుతారు, ఇక్కడ చూడు నీ కళ్ళలో ఆ నీళ్ల నిజమైన ప్రేమకు సాక్షాలు/ ఇష్టపడేశావని ఇది చక్కని పద ప్రయోగం ఇక్కడ 'మరోఆవేదన' కవితలో ప్రేమ గుడ్డిది అంటుంది, మరో సరస శృంగార కవిత 'నీ ఊసులు' కళ్ళతో కళ్ళు కౌగిలించుకున్నట్లు/ అధరాలతోనే కాదు నయనాలలోను/ నువ్వే చాలు 'కవితలో సమిదగా నన్ను నీ స్వేచ్ఛ యాగానికి ఆహుతిస్తావా/ ఇష్టానికి రూపం ఉంటే అది నీవే /ఇది ప్రేమకై పరితపించే కవిత, రస రమ్యంలో అవి అధరాలు కావు /తేనెను ఒడిసిపెట్టిన శృంగార రస దోణులు / కొరుక్కుంటూ స్వేచ్ఛ శృంగారానా స్రవించే స్రవంతులు (ఇది చలం గారి మైదానంలో స్త్రీ స్వేచ్ఛ శృంగారంలో వర్ణనల్లా ఉంది). ఓ వర్షపు చినుకు కవితను పూర్తి చదివి ఆస్వాదిస్తే అందులో ఓ చినుకు వనితను అంచలంచెలుగా ఆవరించి నట్లుగా /వాన వంకతో సొగసంత తడిమినట్లు /శిరస్సుపై నుండి గడ్డం నుండి దొర్లినట్లు, కంఠాన్ని కౌగిలించి, పర్వత పార్శ్వాలపై సుతిమెత్తగా నడుమోంపు పై నుండి జఘనం, నాభిగుహ దాటి, మరెక్కడో మాయమై ఒళ్ళంతా అలికినట్లు ఇదంతా ఓ ప్రణయ శృంగార అనుభూతుల స్వప్నంగా.. చివరికి పాఠకులను మరో లోకానికి తీసుకెళ్తారు. ఇక్కడ నుండి కవిలో సామాజిక కోణాల్ని పరిశీలిస్తే.. అమ్మాయి అంటే అందం,దృష్టి, సృష్టి, చాకిరి కుంపటి మైనస్, అంగడి బొమ్మ, మగాడి సొత్తని పురాణ పురుషులు సజీవంగా పెట్టే పాచిక, బాధ్యత, దాసిగా విక్రయం, పాన్పుకే పడతి, మగాడి కంటే మించి ఉండరాదు, ఉన్నంతలో ఉండడమే స్త్రీ లక్షణమని / సనాతన ధర్మం విధించిన కట్టుబాట్లు గుర్తుచేస్తూ స్త్రీకి బాల్యం నుండి కడదాకా మగాడిపై ఆధార పడాలనేదే /వాటిని అధిగమించి అమ్మాయిలు చదవాలని స్వతంత్రంగా ఎదగాలని గుర్తు చేస్తున్నారు కవి. 'అమానవీయం'లో ముక్కు పచ్చలారని నిరుపేద ఆడపిల్ల తన ఆకలి కోసం యజమాని దాష్టికానికి బలైన హృదయ విదారక విషాదాన్ని చదివితే ఎంతటి కర్కశ హృదయులైన చలించి కన్నీళ్లు పెడతారు అంత గొప్పగా అక్షరీక రించారు, ఆ దయనీయ జీవితాన్ని, ఆకలికి ఆడతనం ఆహుతి అయింది / అన్నం పరబ్రహ్మమని, ఏదో అర్పిస్తేనే కానీ దొరకదని /ఆడకూతురి కన్నెతనం కలవారి పందిరి మంచంపై.. అంటూ నిజంగా ఈ కవితలో ప్రతి పదాన్ని వదలకుండా చదవాలి ఎవరైనా, అంత నిజాయితీగా వుంది కవిత్వం, ఇక్కడ అమ్మాయి అనుక్షణం పడే బాధను ఆగక పారే రుధిరాన్ని, నలిగిన రొమ్ములను ఒత్తుకుంటూ.. ఇంత సూక్ష్మంగా ఆ అమ్మాయి శరీరం లో కష్టాన్ని, ఓ మహిళ గాక మరెవరు ఇంత స్పష్టంగా రాయగలరు? ఇంకా ధర్మం, కర్మం అంటూ ప్రమేయం లేకుండానే పతితలుగా పేరుపడే పసి కూనలేందరో /ఇది పడుపు వృత్తి కాదు/ కడుపు వృత్తి / మరోచోట కన్నతండ్రే బిడ్డను చెరిపేసిన ఘటనలో నీ రక్తాన్ని నువ్వు కలుషితం చేస్తున్నావ్, అంటుంది, నాన్న నాకొద్దు /కంటికి కనబడకుంటే చాలు.. అనటం చాలా విదారకం. ఇలా..మరో దురాచారానికి బలైన ఓ అమ్మాయి గాథ ఇకపోతే దేవదాసీ అమ్మాయిల గురించి.. రాస్తూ.. దేవునికి దాసినా/ దేవునికి భార్యనంట, దేవుడి భార్య దేవత కదా/ మరి వీళ్లేంటి ఊరంతా వాడేసు కుంటున్నారు/ పుట్టించే వాళ్లే కానీ పెంచేవారేది/ నేను బసివిని.. అంటూ ఇంకా ఎన్నో విషయాలు చాలా ఘాడంగా రాశారు. 'కవిత్వం ఓ కైపు' ఈ కవితలో ఓ సున్నిత అంశాన్ని సహజంగా రాశారు కవయిత్రి నిజమంటే..కవి కవిత్వం రాస్తూపోతే సమయం కానీ మరోటి ఏది గుర్తుకు రాదంటూ కవి భార్య రాత్రివేళ భర్తతో సుఖం కోసం పడే ఆరాటాన్ని చాలా బాగా వర్ణిస్తూ /పక్క పక్కనే ఉంటూ పరస్పరం పోరాడాలి/ నాకు మాత్రం లేనట్లు ఉంటావు.. అంటూ కవి భార్య పడే ఆరాటాన్ని ప్రేమగా జాలిగా! చివరగా శ్రమ సౌందర్యం లో శ్రామికు లెందరినో వారి శ్రమను గుర్తు చేశారు, వారి వృత్తులను కూడా, ఇది చాలా బాగుంది కానీ ఓ సూక్ష్మ పరిశీలనతో చూస్తే, వెట్టిచాకిరి, బానిసత్వం చేసే బానిస వృత్తి నుండీ, అదే ..అప్పువడ్డది సుమీ భరతావని వీరి సేవకున్.. జాషువా గుర్తుచేసిన అరుంధతి సుతుని శ్రమ గురించి కూడా రాసుంటే మరింత న్యాయంగా ఉండేది ముగింపులో 'రాజేబుపై ' కవిత సంపుటిలో ఓ మధుర జ్ఞాపకం.. ఇందులో ప్రత్యేకత ఉంది బహుజన హితుడు విశ్వశాంతి ప్రతీక సామాజిక విప్లవ జ్ఞానవేత్త మహాత్మా గౌతమ బుద్ధుడు.. సిద్ధార్థుడనే రాజు నుండి ఋషిగా జ్ఞానోదయం పొందిన బుద్ధునిగా మారి చేసిన బోధనలు, చూపిన బౌద్ధ మార్గం గురించి దాన్ని మరచిన, వర్తమాన రాజకీయ సమాజానికి అన్వయిస్తూ ఎంతో అద్భుతంగా రాయటం విశేషం.. ఎందుకంటే బుద్ధుని ఆధారంగా హేతువాదులు సామాజిక రచయితలు కవులే ఎక్కువగా రచనలు చేస్తుంటారు అలాంటి ఇతివృత్యాన్ని బౌద్ధాన్ని ఆధారంగా ఒక మహిళ అందునా ముస్లిం సాంప్రదాయం లో పుట్టి పెరిగి జీవిస్తున్న కవయిత్రిగా ఇంత చక్కగా రాయటం ఓఅపూర్వ విషయం.. సత్యశోధనలో సిద్ధార్థుడిలా మహర్షిలా /మానవత్వంలో మౌనిలా త్యాగిలా జ్యోతిలా/ జ్ఞానదివ్వెలా స్మరిస్తూనే, నేటి పాలకులు త్రిపీటక సారాన్ని తిప్పికొడుతూ బోధనలెన్నో చేసిన బుద్ధున్ని మరిచాం/ మనం పరమాత్మం అంటూ పరదేశం పాటించే వైనం/ జీవన సారాన్ని ప్రవక్తల సంయక్ సాధనలను శోధించి/ బోధించిన మహర్షిలా మరణంతో జన్మ ముగుస్తుందని తెలిపిన త్రిపీటక సారాన్ని సైతం మరిచారు.. అరాచక అక్రమ అధర్మ పాలనలో అధికారం అంగబలం అర్థబలం శాశ్వతం కాదంటూ గొప్ప సందేశాత్మకంగా తత్వాలన్నీ తగలేస్తూ అంటూ నేటి పరిపాలకులకు హితవులు పలుకుతూ రాయటం ఎంతో అభినందనీయం. ఈ సంపుటిలో మొత్తం 54 కవితలు రాశారు, కవికి ఆలోచనలు ఆవేశం ఆశలు, ఆశయాలు, ఆకాంక్షలు నిండుగా ఉన్నాయి, అవన్ని సామాజిక అంశాలే, సామాజిక మార్పు కోసం, సామాజిక స్పృహతో రాసినవే, చాలా విభిన్నమైన రీతిలో మంచి కవిత్వం రాస్తున్నారు. రాయటం మొదలెడితే మొదలే తప్ప ముగింపుకు అవకాశం లేకుండా అలా అక్షర ధారగా సాగిపోయింది కవిత్వం, అయితే రచయితగా రాస్తే వ్యాసం అవుతుంది కవిగా రాస్తే కవిత్వం అవుతుంది, వ్యాసం సుదీర్ఘంగా రాయవచ్చు, కవిత్వం మాత్రం తానేమి చెప్పదలుచు కున్నారో అదే క్లుప్తంగా, కొంత మర్మంగా చెబితే అది సాహిత్య పరిధిలో, పాఠకుల మదిలో నిలిచిపోతుంది, కవిత్వంలో భాష, అంశం చక్కగా ఉంది, పురాణాల సందర్భాలు బౌద్ధ విధానాలు స్వీయ పరిణితిలో రాశారు, మరో విషయం వీరు ఏ వాదానికి, విధానానికి, వివాదానికి, విమర్శకు కట్టుబడిన కవిత్వం జోలికి వెళ్లలేదు. వర్ధమాన సాహిత్యంలో మరింత విస్తృతంగా సాహిత్య పరిశీలన పరిణితితో మరెన్నో సరికొత్త రచనలు తెలుగు వారికి అందించాలని, వర్ధమాన కవియిత్రిగా శ్రీమతి అస్మతున్నీసా గారు 'సమాజకవి' గా సొంత శైలితో సాహిత్య రంగంలో సుస్థిర స్థానం ఏర్పరచు కోవాలని మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తూ.. అభినందనలు!





**దాసన్నగారి కృష్ణమూర్తి**

## నీ ఓటే...నీ ఆయుధం

ప్రతి రోజూ
జీవన్మరణ పోరాటం
ఉండనే ఉంటుంది
సమయం ఆసన్నమైనపుడే
మన విజ్ఞతను
పోరాట పటిమను
ప్రదర్శించాల్సి వస్తుంది
గతానుభవాల వేదనలు
గడిచిన గత తాలుకా రోదనలు
పునరావృతం కాకుండా
వివేకంతో
వ్యవహరించాల్సిన తరుణమిది
తాయిలాలకు తలొంచితే
భవిష్యత్ తారుమారౌతుంది
ముడుపులకు మొగ్గు చూపితే
భవితవ్యం అగమ్యమవుతుంది
కానుకలకు ముచ్చట పడితే
ముందుకాలం రాబందువవుతుంది
ఐదు వేలకు ఆశపడితే
ఐదేళ్ళ వరకు
ఐదు వేళ్ళు నోటిలోకి పోక
బతుకు భారమవుతుంది
ప్రశ్నించే గొంతుకను
నిలబడే నిజాయితీని
ఎదుర్కొనే నిబ్బరాన్ని
పోరాడే స్థయిర్యాన్ని
నీ ఓటుతో ఎన్నుకో
మరలా తప్పు చేశామన్న
ఆత్మవంచన నుండి తప్పుకో
వివేకం గల ఓటరునని ఒప్పుకో.

**– కయ్యూరు బాలసుబ్రమణ్యం**



## ఉచిత శిక్షణ కేంద్రం ఏర్పాటు అభినందనీయం..: తోలేటి శ్రీకాంత్



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ విజయవాడ ఫుడ్ జంక్షన్ వద్ద ' శ్రీ కృష్ణ మహిళా కుట్టు మిషన్ ఉచిత శిక్షణ కేంద్రం ' ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ మహిళా సంఘం అధ్యక్షురాలు కల్లూరి శ్రీవాణి గారి అధ్వర్యంలో ఏర్పాటు చేశారు ఈ కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తోలేటి శ్రీకాంత్ ప్రారంభించారు ఆయన మాట్లాడుతూ మహిళల ఉపాధికోసం శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు ఈనాడు గౌరవ ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మహిళా సాధికారత కోసం అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని వివరించారు ఈ శిక్షణ కేంద్రం ద్వారా అనేక మంది కి ఉపాధి కలగాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ పురోహిత పరిషత్ అధ్యక్షులు ఆరికట్ల గోవర్ధన శాస్త్రి,తెలంగాణ విశ్వబ్రాహ్మణ ధర్మ పీఠం అధ్యక్షులు రామడుగు నరసింహ చార్యులు,నగర విశ్వబ్రాహ్మణ మహిళా సంఘం ప్రధానకార్యదర్శి సున్నపు భ్రమరాంభ,సభ్యులు వేముల రేణుక,నవత,దుర్గా గార్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ బీ.కే.నందు.కే.వి.కే. శాస్త్రవేత్తల సలహాలు సూచ నలు



నందిగామ అక్టోబర్ 17 ప్రజా పాలన ప్రతినిధి మం డ ల పరిధిలోని కేతవీరుని పాడు గ్రామంలో రైతు భరో సా కేంద్రం నందు కెవికె శాస్త్రవేత్తలు ప్రస్తుతం ప్రతి పం టపై వస్తున్న పురుగు మడత తదితర వాటికి రైతుల కు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగిందిప్రత్తి పంట ప్రస్తుతం కీలకమైన దశలో ఉన్నదని, బెట్ట ఎదుర్కొం టున్న ప్రత్తి పంటకు ఒక శాతం యూరియా ద్రావణం, సూక్ష్మ పోషకాలు అందిస్తే దిగుబడి తగ్గకుండా ఉం టుందని కే.వి.కే. కీటక విజ్ఞాన శాస్త్రవేత్త డా. రాజశేఖర్ తెలియజేశారు. రిలయన్స్ ఫౌండేషన్, కృషి విజ్ఞాన కేంద్రం, గరికపాడు సంయుక్తంగా నందిగామమండలం కేతవీరునిపాడు గ్రామంలో ప్రత్తి రైతులకు నిర్వహించి న అవగాహన కార్యక్రమం లో ప్రస్తుత పంట పరిస్థితు లకు అనుగుణంగా రైతులు చేపట్టవలసిన చర్యలను ఆయన వివరించారు. ఈ సందర్భంగా రైతులతో క లిసి గ్రామంలోని పలు పం పొలాలను పరిశీలించి రై తులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కే.వి.కే. పశు వైద్య నిపుణులు డా.జస్వంత్ రెడ్డి, గ్రా మ గ్రామ వ్యవసాయ సహాయకులు మస్తాన్, రిలయ న్స్ ఫౌండేషన్ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## బహుముఖంగా పనిచేస్తోన్న ప్రభుత్వమిది: రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా సీఎం జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం బహుముఖంగా పనిచేస్తోందని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 32 వ డివిజన్ 231 వ వార్డు సచివాలయ పరిధిలో మంగళవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, కోఆప్షన్ సభ్యురాలు గుండె సుభాషిణితో కలిసి ఆయన పాల్గొన్నారు. రామలింగేశ్వర పేటలో విస్తృతంగా పర్యటించి.. 251 గడపలను సందర్శించారు. గత ప్రభుత్వాలకన్నా ఎంతో భిన్నంగా పేద ప్రజల జీవన ప్రమాణాలను పెంచడమే లక్ష్యంగా సీఎం జగన్ పాలన సాగిస్తున్నారని మల్లాది విష్ణు అన్నారు. తాను చెప్పిన ప్రతి మాటనీ ఆచరిస్తూ దళారులు లేని సంక్షేమ పాలనను అందిస్తున్నారన్నారు. అలాగే ప్రాంత అభివృద్ధిపై ఆరా తీస్తున్నప్పుడు స్థానికుల నుంచి వచ్చిన అపూర్వ స్పందన వెలకట్టలేనిదని మల్లాది విష్ణు అన్నారు. చంద్రబాబు హయాంలో చెరువులను తలపించిన లోటస్ ప్రాంతాన్ని.. ఈ ప్రభుత్వంలో మోడల్ ప్రాంతంగా తీర్చిదద్దడం జరిగిందన్నారు. సెక్టార్ – 5లోనూ అంతర్గత రోడ్ల నిర్మాణానికి రూ. 40 లక్షల నిధులు మంజూరు కాగా టెండర్లు పిలిచి త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు.పర్యటనలో భాగంగా ఈబీసీ నేస్తం లబ్ధిదారులతో ఎమ్మెల్యే మల్లాది విష్ణు కాసేపు ముచ్చటించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలనే కాకుండా, ఇవ్వని పథకాలనూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు పరుస్తున్నారని చెప్పుకొచ్చారు. మేనిఫెస్టోలో చెప్పకపోయినా రెడ్డి, కమ్మ, బ్రాహ్మణ, ఆర్యవైశ్య, క్షత్రియ, వెలమలతో పాటు ఇతర అగ్రవర్ణ సామాజికవర్గాల్లోని పేద మహిళలకు కూడా మేలుచేయాలన్న సత్సంకల్పంతో ఈబీసీ నేస్తం పథకాన్ని ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టినట్లు వెల్లడించారు. చదువుకున్న ప్రతి వ్యక్తికి ఉద్యోగం లభించాలనే లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతోందని ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. విశాఖలో ఇన్ఫోసిస్ సహా ఫార్మా కంపెనీలను ముఖ్యమంత్రి చేతులమీదుగా ప్రారంభించుకోవడం శుభపరిణామన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్కరూ నిరుద్యోగిగా మిగలకూడదనే లక్ష్యంతో ఈ ప్రభుత్వం పనిచేస్తుంటే.. రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ ను దెబ్బతీసేలా ప్రతిపక్షాలు వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో నాయకులు గుండె సుందర్ పాల్, ఒగ్గు గవాస్కర్, పేరం త్రివేణిరెడ్డి, గుడిసె శ్యామ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పర్సనాలిటీ డెవలప్మెంటుపై అవగాహన కార్యక్రమం



నరసాపురం, అక్టోబర్ 17 (ప్రజాపాలన ప్రతినిధి) :దసరా సెలవుల సందర్భంగా స్థానిక ప్రథమశ్రేణి శాఖా గ్రంథాలయంలో గ్రేడ్ వన్ లైబ్రేరియన్ కేజేఎస్ఎల్ కుమారి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులలో మంగళవారం స్థానిక వై.ఎన్ కళాశాల హెచ్ఆర్డీ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ చినమిల్లి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి పర్సనాలిటీ డెవలప్మెంటుపై మాట్లాడుతూ ఒక భవనం నిర్మించాలంటే నాలుగు స్తంభాలు అవసరమని అదేవిధంగా మన చదువులో కూడా నాలుగు అంశాలు ముఖ్యమైనవని అవి వినడం, చదవడం, రాయడం, మాట్లాడడమని వివరించారు. మంచి మాటలు వినాలని మంచి పుస్తకాలు చదవాలని అక్షర దోషాలు లేకుండా వ్రాయాలని ఆత్మవిశ్వాసంతో మాట్లాడాలని తద్వారా మన వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్, వేమన పద్యాలు సుమతి శతకాలను వివరించారు. బిఎస్ఎన్ఎల్ విశ్రాంత డిప్యూటీ మేనేజర్ కె. శ్రీనివాస్ కెరీర్ గైడెన్స్, పుస్తకపఠనం, పత్రికాపఠనం చేయించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త రంగినీడి సుబ్బారావు, కొప్పర్తి విజయ్ కుమార్, సుధీర్ మోహన్, సూర్య బాబు ,జీవన్ కుమార్ విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విశాఖ జిల్లా పద్మనాభంలో విద్యుత్ సబ్ స్టేషన్ను అనంతవరం గ్రామస్తులు ముట్టడించారు

భీమిలి ప్రజాపాలన ప్రతినిధి అక్టోబర్ 17: గొల్లలపాలెం లో ఈనెల 14న విద్యుత్ షాక్ కు గురై తీవ్ర గాయాలతో కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న దువ్వి విష్ణు (23) కు న్యాయం చేయాలని విద్యుత్ ముందు ఆందోళన నిర్వహించి విద్యుత్ శాఖ ఏఈ కు వినతి పత్రం అందజేశారు. లైన్ మ్యాన్ రాధాకృష్ణ నిర్లక్ష్యం తోనే అనధికార అనుభవం లేని యువకుల తో విద్యుత్తు సమస్యల పనులు కొనసాగుతున్నాయన్నారు.ఈ నేపథ్యంలోనే గొల్లల పాలెం లో ఓ ఇంటి విద్యుత్తు సమస్య ఫిర్యాదు రావడంతో దువ్వి విష్ణు అనే యువకుడు ను లైన్ మ్యాన్ పంపించాడన్నారు. విద్యుత్తు మరమ్మతులు చేస్తుండగా కరెంట్ షాక్ కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయన్నారు.క్షతగాత్రుడు విష్ణు పరిస్థితి విషమంగా ఉందని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.లైన్ మ్యాన్ పై చర్యలు తీసుకోవాలని నినదించారు. తో పాటు విద్యుత్ శాఖ బాధ్యతగా క్షతగాత్రుడికి సహాయ సహకారాలు అందించాలన్నారు. ధర్నాలో గ్రామస్తులతో పాటు క్షతగాత్రుని కుటుంబీకులు పాల్గొన్నారు.

## దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి కి నాయకులు ఇచ్చే గౌరవం ఇదేనా..?



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి అక్టోబర్ 17: విశాఖపట్నం జిల్లా భీమిలి నియోజకవర్గం ఆనందపురం మండలం గంభీరం పంచాయితీ ఆర్టీవో ఆఫీస్ హైవే వద్దనున్న రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద చుట్టూ తుప్పలు చెత్త చదారంతో నిండుకున్న ధర్మంలో ఆయనపై మక్కువతో ఆయన ఆయన విగ్రహాన్ని ప్రతిష్టింపచేసిన నాయకులు ఆయన జన్మదినానికి గాని వర్ధంతి గాని ఇటువైపు చూసి తరువాత చూసి చూడనట్టుగా ఉండిపోతున్నారు ఇటువంటి వైయాన్ని తీవ్రంగా ఖండించి కేటాయించిన స్థలం చుట్టూ ప్రహారీని గాని లేదా ఓపెన్ జిమ్ వంటి వసతులు కల్పించాలి అని మంత్రి అవంతినీ భీమిలి ఇంచార్జ్ మహేష్ నీ ఆయన్ని గౌరవించుకోవాల్సిందిగా గ్రామస్తులు నాయకులను కోరారు

## మెగా ఉచిత పశువైద్య శిబిరం కు అనూహస్పందన

భీమిలి ప్రజాపాలన ప్రతినిధి అక్టోబర్ 17: భారత ప్రభుత్వం పశుధన్ జాగ్రతి అభియాన్ దిన బోని గ్రామము నందు, పథకంలో భాగంగా శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పశు సంవర్ధకశాఖ సంయుక్త అధ్యర్యంలో ఉచిత మెగా గర్భకోశ వ్యాధి సదస్సు శిబిరంలో చికిత్సలు 02, రైతుల అవగాహన ఏర్పాటు చేయడం జరిగింది. సుమారు175 పశువులకు గర్భకోశవ్యాధి మందులు అందించిఆపరేషన్లు, మైనర్ హెర్నియా ఆపరేషన్లు, 07 సర్జరీలు నిపుణులచే చేయడం జరిగింది. ఇందులో భాగంగా వ్యాధి నిరోధక టీకాలు, యాజమాన్యులకు ప్రత్యేకంగా మినరల్ మిక్చర్ కిట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు పెద్ద ఎత్తున హాజరై వారి సందేహములు నిపుణుల సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక %వీరా% –నియర్ మళ్ళి వెంకటరావు గారు, %వూవీజ% ఛేర్మెన్ 181 బోని అప్పలనాయుడు గారు, స్థానిక సర్పంచ్ అప్పలకొండ గారు, బోని సన్యాసినాయుడు గారు, బోని పార్వతి (%వీూజ% గార కుశులవాడు సర్పంచ్ శివాని గారు

## గ్రామాలలో అంతర్గత రోడ్ల నిర్మాణం: ప్రభుత్వ విప్ గ్రంధి



భీమవరం, అక్టోబర్ 17 (ప్రజాపాలన ప్రతినిధి) :గ్రామాలలో ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రోడ్లు కూడా నిర్మించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ తెలిపారు. భీమవరం మండలం బేతపూడి గ్రామ పంచాయతీలోని యమునాపల్లి వద్ద రూ.12 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు నిర్మాణానికి, బేతపూడి గ్రామంలో 12 లక్షలతో నిర్మించే అంతర్గత సిసి రోడ్ల నిర్మాణానికి మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాలలో అంతర్గత రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ సౌకర్యం కల్పించేందుకు పెద్దఎత్తున నిధులను ఖర్చు చేస్తున్నామని అన్నారు. గ్రామాలలో అంతర్గత రోడ్లు లేకపోతే ప్రజలు ఇబ్బందులు పడే పరిస్థితులు ఉన్నాయని అందుకే ప్రతి గ్రామంలో అంతర్గత రోడ్లు ఎక్కడ ఎక్కడ నిర్మించాలనే దానిపై రూట్ మ్యాప్ కూడా తయారు చేయడం జరిగిందని అన్నారు. ఇక ప్రజలకు పూర్తిస్థాయిలో స్వచ్ఛమైన త్రాగు నీటిని అందించేందుకు జలజీవన్ మిషన్ పథకంలో మొదటి విడత రూ. 20 కోట్లు నిధులు మంజూరయ్యాయని ఈ పథకంలో ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ ఉండేవిధంగా పైపులైను ఉచితంగా వేయడం జరుగుతుందని అన్నారు. ప్రజలు సుఖశాంతులతో ఉండేందుకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని ఆయన అన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష పథకంలో ప్రజలు ఉచితంగా వైద్య సేవలు పొందాలని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ కోరారు. స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్లో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ వైద్య శిబిరాల్లో ప్రభుత్వం ఉచితంగా మందులు కూడా పంపిణీ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహారాజు, జడ్పిటిసి కాండ్రేగుల నరసింహ రావు, ఏ ఎంసి మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, తాసిల్దార్ వై రవికుమార్, పంచాయతీరాజ్ డిఈ జి స్వామి నాయుడు, కడియం వెంకటేశ్వరరావు, బుంగా ప్రహ్లాదుడు, కొట్టి కుటుంబరావు, సమతం ఉమా, కడియం నాగ భూషణం, సమతం రామకృష్ణ, నేతల ఇజ్రాయిల్, తంగేళ్ల కృష్ణ, పాకెర్ల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష సద్వినియోగం చేసుకోండి



ఏర్పేడు, అక్టోబర్ 17:జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మడిబాక సర్పంచ్ కడివెళ్ల చెంగల్ రాజు కోరారు. దేశంలోనే ఏ సీఎంకు రానిగొప్ప ఆలోచన జగనన్నకు వచ్చిందని,దాని ఫలితమే జగనన్న ఆరోగ్య సురక్ష పథకమని మడిబాక గ్రామ పంచాయతీ సర్పంచ్ కడివెళ్ళ చెంగల్ రాజు తెలిపారు.సీఎం గా చేసిన ప్రతినను నిజం చేసేందుకు వైద్య,ఆరోగ్య సిబ్బంది మడిబాక గ్రామ పంచాయతీ ఇంటింటికి వెళ్ళి ప్రజలకు సేవాలందిస్తున్నారన్నారు. సర్పంచ్ చేతుల మీదుగా శిబిరంలో వైద్య సేవలు పొందేందుకు టోకెన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ పి హెచ్ దివ్యశ్రీ, ఏ ఎన్ ఎం జి.లలిత,ఆశా వర్కర్ వెంకటమ్మ పాల్గొన్నారు.



















## గాయత్రీ దేవి గా దర్శనమిచ్చిన కారంపుడి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు



కారంపూడి.. అక్టోబర్17.. .ప్రజాపాలన... ప్రతినిధి :పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో దేవి నవరాత్రుల సందర్భంగా మూడవరోజు గాయత్రీ దేవి అలంకారంతో భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు ఉదయం మహిళా భక్తులచే కుంకుమ పూజలు ప్రారంభమయ్యాయి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం అధ్యక్షులు చితిరాల వెంకట కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దేవీ నవరాత్రులు కంటే ఈ సంవత్సరం వైభవంగా నవరాత్రులు జరుపుతున్నామని భక్తులు అందరూ వచ్చి అమ్మవారిని దర్శించుకొని కృపాకటాక్షాలు దీవెనలు పొందాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మరియు ఆర్యవైశ్య యువజన సంఘం ఆర్యవైశ్య మహిళలు ఆర్యవైశ్య పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల విశ్వరూప పాదయాత్రను ఘనంగా రెండవ రోజు ప్రారంబించిన యమ్.ఆర్.పి.యస్, యమ్.యస్.పి శ్రేణులు



చౌడేపల్లి మండల, అక్టోబర్ 17 (ప్రజాపాలన న్యూస్):: చిత్తూరు జిల్లా, చౌడేపల్లి మండల కేంద్రంలో యమ్.యస్.పి కన్వీనర్ బాజీగం హరిబాబు, కో-కన్వీనర్ పగడాల గోవిందు, యమ్.ఆర్.పి.యస్ కన్వీనర్ అందలపల్లె అంజప్ప, మల్లూరి హరిబాబు మాదిగ అధ్యక్షతన 2వ రోజు మాదిగల విశ్వరూప మహా పాదయాత్ర ఘనంగా ప్రారంభించిడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర స్థాయి నుండి మొదలు గ్రామస్థాయి వరకు యమ్.ఆర్.పి.యస్, యమ్.యస్.పి మరియు అనుబంధ సంఘాల నాయకులు మాదిగల విశ్వరూప సంఘీభావ మహా పాదయాత్రను మండల, నియోజకవర్గల స్థాయిలో ప్రారంభించాలని కృష్ణ మాది ఆదేశాల మేరకు యమ్.ఆర్.పి.యస్, యమ్.యస్.పి పుంగనూరు నియోజకవర్గం మల్లువారి పల్లెనుండి యమ్.ఆర్.పి.యస్, యమ్.యన్.పి అనుబంధ సంఘాల పాదయాత్ర ను ఘనంగా ప్రారంబించడం జరిగింద ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు చిత్తూరు జిల్లా, పుంగనూరు నియోజకవర్గం యమ్.యస్.పి ఇన్చార్జి బి.నరసింహులు, మాటూరి మురళి మాట్లాడుతూ షెడ్యూల్ కులాల వర్గీకరణ సాధన కోసం మందకృష్ణ మాది గారి నాయకత్వంలో గత 29 సంవత్సరాలుగా అలుపెరగని పోరాటాలు చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా మాదిగ, మాదిగ ఉప కులాలకు న్యాయం జరగాలంటే ఏబిసిడి వర్గీకరణ అత్యంత కీలకమని అది సాధించే దిశలో కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీతో తడోపేడో తేల్చుకోవడానికి చిట్ట చివర యుద్ధం గా మహా జననేత మందకృష్ణ మాదిగ అలంపూర్ నుండి హైదరాబాదుకు నిర్వహిస్తున్న మహా పాదయాత్రకు సంఘీభావంగాయమ్.ఆర్.పి.యస్, యమ్.యస్.పి శ్రేణులు అనుబంధ సంఘాల నాయకత్వాన్ని కూడగట్టుకుని ప్రతి గ్రామంలో పంపిణీ చేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుంగనూరు మండలం కన్వీనర్ మాతంగి నాగభూషణం, కో-కన్వీనర్ వనమలదిన్ని వెంకటరమణ, పలగార్లపల్లె టీచ్చర్ సుధాకర్ శేఖర, రంజిత్, ధనుంజయ, కాటిపేరి శంకర బాలాజీ, మారి మణి, నాగరాజు, సుబ్రహ్మణ్యం, మల్లువారిపల్లె నారాయణ, శంకర, శ్రీరాములు, జయసింహా, రెడ్డిప్రకాష్, కొత్తకోట చందు, మహేష్, సురేష్ మరియు వివిద గ్రామాలనుండి గ్రామస్థలు మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు..

## కనకమహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను దంపతులు



జగ్గయ్యపేట అక్టోబర్ 17 ప్రజా పాలన ప్రతినిధివిశా ఖపట్నంలో బురుజుపేటలో కొలువైన శ్రీకనక మహా లక్ష్మీ అమ్మవారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవి ప్,జ గ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను వారి సతీమణి సామినేని విమ లభాను కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు అ నంతరం దేవస్థాన అధికారులు,వేద పండితులు వా రికి ఘన స్వాగతం పలికి సాంప్రదాయ బద్ధంగా ప్రత్యే క పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు

## గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు



చందర్లపాడు అక్టోబర్ 17 ప్రజా పాలన ప్రతినిదిమం డలంలోని "తోటరావులపాడు" గ్రామంలో గడపగడ పకు -మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగ ళవారం శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందజే స్తున్న సంక్షేమ పథకాల బుక్ లెట్ లనుప్రజలకు అం దజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్ర జలు, కార్యకర్తలే వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన బలమని, రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ పథకాలు అమలు చేస్తూ సంక్షేమ రారాజుగా సీఎం జగనన్న ఖ్యాతి గ డించారని తెలిపారు. ఎన్ని పార్టీలు కలిసి వచ్చిన జగ నన్న ఒంటరిగానే ఎన్నికలకు వెళ్లి ఘనవిజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు.టిడిపి పాలనలో పక్కా గృహాలు- పింఛను మంజూరు కావాలంటే ఏళ్ళ కొద్దీ అధికారులు, నాయకుల చుట్టూ ప్రదక్షిణాలు చేయా ల్సి వచ్చేదని, నేడు జగనన్న పాలనలో వాలంటీర్లే ఇళ్ల వద్దకు వచ్చి పథకాల ప్రయోజనాలు వివరించి దర ఖాస్తు చేస్తున్నారని, జగనన్న పాలనలో తామంతా సంతోషంగా ఉన్నామని పలువురు అభిప్రాయం వ్య క్తం చేశారు ఈ కార్యక్రమంలో స్థానికప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పా ల్గొన్నారు

## 77రోజులుగా రాజన్న ఉచిత భోజనం



జగ్గయ్యపేట అక్టోబర్ 17 ప్రజా పాలన ప్రతినిధి ప ట్ట ణంలో కోదాడ రోడ్ లో గల వైసీపీ పార్టీ కార్యాలయం లో ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే సామినేని ఉదయ భాను ఆధ్వర్యంలో గత 77 రోజులుగా రాజన్న ఉచిత క్యాంటీన్ ద్వారా పేదలకు ఆహారాన్ని అందిస్తూ వ స్తున్నారు అదే క్రమంలో మంగళవారం రోజు కూడా రాజన్న ఉచిత క్యాంటీన్ కొనసాగించి పలువురికి అ న్నదానాన్ని చేశారు మంగళవారం కీర్తిశేషులు జొన్నభ ట్ల సూర్యనారాయణ మూర్తి78వ జయంతి సందర్భం గా వారి కుమారులు అన్నప్రసాదం ఏర్పాటు చేయిం చారు.

## టిడిపి గెలుపుకు ప్రతి ఒక్కరు నాంది పలకాలి: ఫైర్ బ్రాండ్ సుధారెడ్డి



చిన్నగొట్టిగల్లు మండలం, అక్టోబర్ 17 (ప్రజాపాలన న్యూస్):: మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని, "బాబు తో నేను" కార్యక్రమాన్ని చేపట్టిన ఫైర్ బ్రాండ్ సుధా రెడ్డికి ఇంటింటా అపూర్వ ఆదరణ లభించింది, టిడిపి- జనసేన పార్టీ కార్యకర్తల నడుమ ప్రజలు హర్షద్వానాల మధ్య భారీగా బాణ సంచాలను పేల్చారు.ఆమెకు శాలువాలను కప్పి పుష్ప గుచ్చాలను అందించారు. మహిళలు మంగళ హారతులతో దీవించి పూల వర్షం కురుపిస్తూ ప్రజలు బ్రహ్మరథం పట్టారు.ఫైర్ బ్రాండ్ పులివర్తి సుధా రెడ్డికి వస్తున్న అపూర్వ ప్రజాదరణతో మండలంలో రాజకీయ సమీకరణాలు మారిపోతున్నాయి. ఇంటింటా కరపత్ర ప్రచారం కార్యకర్తల్లో మాంచి జోష్ ను నింపారు.తెలుగుదేశం పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరూ నాంది పలకాలని టిడిపి చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి, ఫైర్ బ్రాండ్ సుధా రెడ్డి ప్రజలను కోరారు. మంగళవారం చిన్నగొట్టిగల్లు మండలం భాకరాపేట పంచాయతీలో మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని, బాబుతో నేను కార్యక్రమాన్ని పులివర్తి సుధా రెడ్డి చేపట్టారు. ఈ సందర్భంగా టిడిపి ఫైర్ బ్రాండ్ సుధా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు హయాంలో బీసీల కోసం అనేక సంస్కరణలను అమలుచేసి వారి సంక్షేమానికి పెద్దపీట వేసి ఆదరించారని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీకి వెన్నెముక నిలిచిన బీసీ వర్గాల వారిని సాంఘికం గాను, ఆర్థికం గాను, రాజకీయ గాను అభివృద్ధి చేసిన ఘనత నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో ఉన్న మహిళల్ని స్వయం సంఘాలు ద్వారా సంఘటితం చేస్తూ మహిళా శక్తిని ప్రపంచానికి పరిచయం చేసిన ఘనుడిని చంద్రబాబు నాయుడు పై ఆమె ప్రశంసల జల్లుల కురిపించారు. ప్రతిపక్ష హోదాలో ప్రజా సమస్యలపై పరిష్కార దిశగా పోరాడే చంద్రబాబు నాయుడు పై ఈ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు అప్రజాస్వామ్యమన్నారు. ఈ ప్రభుత్వంలో వ్యవస్థలన్నీ నిర్వీర్వ మైపోయాయని వాటిని అన్నింటిని పునరుద్ధరించడానికి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు రావాలని అందుకు ప్రజల ఆశీస్సులు కావాలని ఆమె కోరారు. వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపడానికి రాష్ట్రంలో ఉన్న అన్ని పార్టీలు ఏకమవుతున్నాయని అన్నారు. టిడిపి జనసేన పార్టీల పొత్తులతో రాష్ట్రంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. సంకీర్ణ ప్రభుత్వంతోనే రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉంటారని అన్నారు. బడుగు బలహీన వర్గాల వారి మద్దతు టిడిపి పార్టీకి ఉండడంతో కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నెలకొంది.వైసీపీ పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీలోభారీగా వచ్చి చేరుతుడండం శుభపరిణామన్నారు. వైసీపీ పార్టీ నుంచి ఇంకా చేరాల్సిన వారు చాలామంది ఉన్నారని వారందరూ సమయం కోసం వేచి చూస్తున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలారా కదిలి రండి రానున్నది మన ప్రభుత్వమే అని ఆమె భరోసా ఇవ్వడంతో కార్యకర్తల్లో నూతనోత్సాహం నెలకొంది. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన నాయకులు, కార్యకర్తలు, మహిళలు ,యువత, తదితరులు పాల్గొన్నారు.

## నవరత్నాలు పేదల పాలిట పెన్నిధి: రాష్ట్ర ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి



ప్రజా పాలన ,(ఎస్ఆర్ పురం- ప్రతినిధి):ఎస్ఆర్ పురం మండలం కొత్తపల్లి సచివాలయ పరిధిలో గడపగడప మన ప్రభుత్వ కార్యక్రమం సర్పంచ్ డిల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి మరియు రాష్ట్ర ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానంద రెడ్డి పాల్గొన్నారు. గజమాలతో సత్కరించి పూలబాట వేసి మహిళలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల మతాలు విభేదాలు లేకుండా నిరంతరం శ్రమించి పేదల పెన్నిధిగా ఆశాజ్యోతి గా సంక్షేమ పథకాలను అందిస్తున్న మహోన్నత వ్యక్తి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. పంచాయతీ ల్లో గ్రామ సచివాలయాన్ని మరియు వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజసేవలకు దృఢసంకల్పంతో ప్రజల వద్దకే పాలన అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని అన్నారు. జరగబోవు ఎన్నికల్లో వైయస్సార్ ప్రభుత్వానికి ప్రజలు పట్టం కడతారని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం గ్రామ ప్రజలు గ్రామంలో ఉన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందిస్తూ గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలంటూ అధికారులకు ఆదేశాలను ఇచ్చారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం ప్రతి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదని ప్రతి గడపకు వెళ్లి తెలుసుకొని లబ్ధి పొందని వారికి అందేవిధంగా అధికారులను ఆదేశించారు. అనంతరం కొత్తపల్లి రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి రామచంద్రన్ స్థానిక ప్రాథమిక వైద్యశాలకు ఉచితంగా ఈసీజీ పరికరాన్ని డిప్యూటీ సీఎం నారాయణస్వామి ,ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయనందరెడ్డి చేతులమీదుగా ఆరోగ్య సిబ్బందికి అందించారు. ఈ విధంగా ప్రతి ఒక్కరూ సేవా దృకృథంతో ముందుకు రావాలన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రమణ ప్రసాద్ రెడ్డి ,ఎంపీపీ సరిత జనార్ధన్, మాజీ జెడ్పిటిసి గురువారెడ్డి, ఎంపీటీసీ సుజాత డిసిసి బ్యాంక్ డైరెక్టర్ బాలసుబ్రమణ్యం, మండల కన్వీనర్ మణి, మాజీ సర్పంచ్ విజయబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి సూరి రెడ్డి, కో- ఆప్షన్ మెంబర్ ఏసయ్య, బూత్ కన్వీనర్ కోటిరెడ్డి బాబు, తాసిల్దార్ బెన్ను రాజు, ఎంపీడీవో కృష్ణయ్య, విద్యుత్ శాఖ డి ఈ చిన్న రెడ్డప్ప రెడ్డి, ఏడి నాగరాజు, నాయకులు గోవింద్ రెడ్డి, సుధా, పవన్, సాంబ ,సునీల్, మండల అధికారులు, నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన- తెదేపాతోనే రాష్ట్రం అభివృద్ధి: బొమ్మిడి నాయకర్



నరసాపురం, అక్టోబర్ 17 (ప్రజాపాలన ప్రతినిధి) : జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పితాని బాలకృష్ణ ఆధ్వర్యంలో ముమ్మిడివరం నియోజకవర్గంలో నిర్వహిస్తున్న ఇంటింటికీ జనసేన కార్యక్రమంలో మంగళవారం జనసేన పార్టీ రాష్ట్ర పీఏసీ సభ్యుడు, జనసేన- తెదేపా సమన్వయ కమిటీ సభ్యుడు, నరసాపురం నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని పితాని బాలకృష్ణ, జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి జనసేన పార్టీ సిద్ధాంతాలను, పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజలకు వివరించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలన్నా, నిరు పేదల జీవితాలలో మార్పులు రావాలన్నా రానున్న ఎన్నికలలో జనసేన- తెదేపా అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా పితాని బాలకృష్ణ, బొమ్మిడి నాయకర్ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ముమ్మిడివరం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.

## "జగనన్న ఆరోగ్య సురక్ష" శిబిరాన్ని సందర్శించిన సి.ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని



ఏలూరు, ప్రజాపాలన ప్రతినిధి : జగన్ మోహనరెడ్డి ప్రభుత్వం తెచ్చిన సంస్కరణల ఫలాలు పేదలు, మధ్యతరగతి ప్రజలు అనుభవం లోకి తెచ్చుకోవడం దృష్ట్యా జగన్ అవసరం ఈ రాష్ట్రానికి ముమ్మందు మరింతగా వుందని సి.ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు అన్నారు. ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల గ్రామంలో "జగనన్న ఆరోగ్య సురక్ష" శిబిరాన్ని ఆయన మంగళవారం సందర్శించి, పాల్గొన్న ప్రజానీకాన్ని ఉద్దేశించి మాట్లాడారు. మీ ఇంటికి ప్రభుత్వ పథకాలను నిరంతరం అందించే వాలంటీర్ల వ్యవస్థ కొనసాగాలన్నా, ప్రజలకు విద్య, వైద్య రంగాల్లో ప్రభుత్వం అందిస్తోన్న పలు పథకాలు కొనసాగాలన్నా, రైతు భరోసా కేంద్రాల ద్వారా ఏక గవాక్ష విధానంలో విత్తనాలు, పురుగు మందులు, ఎరువులు,వంటి ఇన్ పుట్స్ సకాలంలో అందాలన్నా జగన్ అవసరం ఈ రాష్ట్రానికి వుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం కొనసాగించే సంక్షేమం, అభివృద్ధి పథకాలు ప్రతి ఒక్కరికీ అవసరమే నని ఆయన అన్నారు.ప్రజల మనోభావాలు స్వయంగా విని, చూసి ప్రతిస్పందించాలని ఆయన కోరారు. ఇటువంటి ప్రభుత్వం పై విషం చిమ్ముతూ, అభివృద్ధి జరగడం లేదని, ప్రజల్ని తప్పుదోవ పట్టించేరాతల్ని, మాటల్ని నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ఒక వర్గం మీడియా ప్రత్యేకంగా జగన్ ప్రభుత్వం పై విషం చిమ్ముతోందని ఆయన ఆరోపించారు. ప్రతి జిల్లాలోనూ అభివృద్ధి పనులకు జగన్ మోహన రెడ్డి శ్రీకారం చుట్టారని ఆయన అన్నారు. లక్షలాది కోట్ల రూపాయలతో పలు నిర్మాణాత్మక పనులు చెపట్టారన్నారు. గత 46 ఏళ్ళు గా మీడియాలో పనిచేసిన అనుభవంతో చెబుతున్నామని తీరప్రాంతం పై పూర్తి దృష్టి పెట్టిన ముఖ్య మంత్రి జగన్ మినహా మరొకరు లేరన్నారు. రామాయపట్నం, మూలపాడు, మచిలీపట్నం వంటి పోర్టులు సుమారు 9 ఫిషింగ్ హార్బర్లు నిర్మాణంలో వున్నాయన్నారు. విశాఖ పట్నం ఐ.టి. హబ్ గా మారనుందన్నారు. రామాయపట్నం పోర్టు వద్ద 40 వేల కోట్ల తో పరిశ్రమ రాబోతోందన్నారు.గోపాలపురం శాసన సభ్యులు తలారి వెంకటరావు సభకు అధ్యక్షత వహించారు.

## అనారోగ్యంతో వార్డు వాలంటీర్ కిల్లా. వెంకటేష్ మృతి



కారంపూడి..అక్టోబర్17..ప్రజాపాలన... ప్రతినిధి :అనారోగ్యంతో కారంపూడి పట్టణానికి చెందిన వార్డ్ వాలంటీర్ కిల్లా. వెంకటేష్ మరణించారు. అయన మృతదేహాన్ని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి, యువజన విభాగం పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల జోనల్ ఇంచార్జి పిన్నెల్లి. వెంకటరామిరెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించారు వాలంటీర్ వెంకటేష్ జగనన్న అందిస్తున్న నవరత్నా పథకాలను కారంపూడిలోని తమ పరిధిలో గల లబ్ధిదారులకు అందించి వార్డు వాలంటీర్లలో మంచి పేరు సంపాదించారాని అయన మృతి బాధాకరమని వెంకటరామిరెడ్డి అన్నారు. వెంకటేష్ కుటుంబానికి వార్డు వాలంటీర్లు అందించిన ముప్పై వేలు, వైఎస్ఆర్ భీమా ద్వారా మట్టి ఖర్చులకు అందించిన సహాయం పదివేలు కలిపి మొత్తం నలభై వేల రూపాయలను వెంకటేష్ కుటుంబసభ్యులకు అందించారు. వెంకటేష్ కుటుంబానికి అండగా ఉంటామని ఈ సందర్భంగా కుటుంబసభ్యులకు పిన్నెల్లి. వెంకటరామిరెడ్డి భరోసా ఇచ్చారు. ఇది ఇలా ఉండగా వెంకటేష్ కు భార్య ఇద్దరు పిల్లలు కలరు. ఈ కార్యక్రమంలో ఎంపీపి మేకల. శారదశ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ షఫీ, వైసీపీ నాయకులు బొమ్మిన. అల్లయ్య, చిలుకూరి. చంద్రశేఖర్ రెడ్డి, పాతూరి. రామిరెడ్డి, కొమ్ము. చంద్రశేఖర్, సర్పంచ్ రామావత్. ప్రమీలభాయి తేజానాయక్, కోమెర. పిచ్చయ్య, చల్లా. ప్రసాద్, మిరియాల. రాజశేఖరరెడ్డి, ఆశం. విజయభాస్కర్ రెడ్డి, జొన్నలగడ్డ. శ్రీను, కారాలపాటి. సుబ్బారావు, విద్యకమిటి చైర్మన్ అతుకూరి. గోపి, కిల్లా. కాశీ, కోరే. సత్యం, షేక్. మస్తాన్, సుదర్శన్, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షిత సద్వినియోగం చేసుకోవాలి:

### వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు కామసాని పద్మనాభరెడ్డి



ప్రజా పాలన న్యూస్. చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గం వెదురుకుప్పం మండలం జక్కదన ఉన్నత పాఠశాల మైదానంలో లో ఈరోజు జగనన్న ఆరోగ్య సురక్షిత కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ నాగరాణి మాట్లాడుతూ ఆరోగ్యానికి భరోసా ఇస్తూ జగనన్న ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న ఆరోగ్య స్వచ్ఛత కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు కామసాని పద్మనాభరెడ్డి తెలియజేశారు. అదేవిధంగా ప్రతి ఇంటికి సర్వే చేసి వారు ఆరోగ్యాన్ని ప్రాథమికంగా గుర్తించి ఆరోగ్యంగా స్వస్థత కార్యక్రమం ద్వారా వైద్యం నిపుణులతో పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేయడంతో పాటు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఆరోగ్య శ్రీ పథకాన్ని వర్తింపజేసి మెరుగైన వైద్యం సేవలను అందించే దిశగా ఈ ఆరోగ్య శ్రీ పథకాన్ని చేపడుతున్నామనీ చెప్పారు. జగనన్న మదిలో నుంచి ప్రతి ఒక్కరు వైద్యం వైద్యము మౌలిక సదుపాయాల కల్పన దయంగా వివిధ కార్యక్రమాలను రూపకల్పన చేస్తూ ప్రజల యోగక్షేమాలను ఒక కుటుంబం పెద్ద కంటే ఎక్కువగా ఆలోచిస్తున్నారు. నిరంతరం ప్రజలకు మంచి చేయాలని సదుద్దేశంతో ఆలోచనలను కార్యరూపదార్చడంలో ముఖ్యమంత్రి కీలక పాత్ర పోషిస్తున్నారు. బొమ్మయ్యపల్లి సర్పంచ్ చొక్కా గోవిందయ్య, కోఆప్షన్ నెంబర్ వెంకటేష్, పుత్తూరు ఎక్స్ మార్కెటింగ్ డైరెక్టర్ రామయ్య, ఆశ వర్కర్లు డాక్టర్లు అంగన్వాడీ సిబ్బంది నర్సులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వైసీపీ నేతలు నోరు అదుపులో ఉంచుకోవాలి



పాలకొల్లు, అక్టోబర్ 17 (ప్రజాపాలన ప్రతినిధి) : నారా భువనేశ్వరి పట్ల వైసీపీ నేతలు అసందర్భ ప్రేలాపనలు వాగితే నాలుకలు చీరేస్తామని రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, పశ్చిమ గోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి హెచ్చరించారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో డాక్టర్ రాజలక్ష్మి మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి తమ పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. రెండు వాక్యాలు కూడా సరిగా మాట్లాడలేని వ్యక్తి రాష్ట్రానికి ఉప ముఖ్య మంత్రి అని ఇది ఆంధ్రప్రదేశ్ ప్రజలు చేసుకున్న దురదృష్టమని అన్నారు. ఒక పవిత్రమైన హోదాలో ఉండి అపవిత్రంగా, ఆ సందర్భంగా మాట్లాడటం వైసీపీ నేతలకే చెల్లిందని నాయకులకే ఆమె విమర్శించారు. వైసీపీ నేతలు తమ నోళ్లను అదుపులోపించుకోవాలని తమ పార్టీకి చెందిన మహిళా నేతల పట్ల అడ్డదిడ్డంగా వాగితే నాలుకలు చీరేస్తామని ఈ సందర్భంగా డాక్టర్ రాజ్యలక్ష్మి హెచ్చరించారు. రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు కర్నేని రోజారమణి మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి తప్పుడు మాటలను వెనక్కి తీసుకోకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కార్యదర్శి తాయారు, తాళ్లూరి విజయలక్ష్మి, పెండ్యాల భవాని, దేవగనుగుల వరలక్ష్మి, కొండేటి లక్ష్మి, రాజేశ్వరి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పట్టని 'చెత్త' ప్రభుత్వం: డా.చదలవాడ అరవింద బాబు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. అక్టోబర్ 17 (ప్రజాపాలన ప్రతినిధి.): రాష్ట్రానికి కొత్తగా ఒక్క పరిశ్రమ రాలేదు,కొత్తగా ఒక్క పెట్టుబడి రాలేదు,కానీ,పెట్టుబడులకు గమ్యస్థానంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దిన చంద్రబాబు పై కేసులు పెట్టి వేధించడం జగన్ రెడ్డి ఫ్యాక్షన్ మనస్థత్వానికి నిదర్శనమని నరసరావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్-ఛార్జ్ డా??చదలవాడ అరవింద బాబు పేర్కొన్నారు.స్కిల్ ప్రాజెక్టుతో లక్షల మంది యువతకు శిక్షణ ఇచ్చి,లక్షల వేతనాలతో ఉద్యోగాలు అందించిన చంద్రబాబు పై ఆరోపణలు చేయడానికి జగన్ రెడ్డి సిగ్గుపడాలి అన్నారు.చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ నరసరావుపేట పట్టణంలో 11 వార్డ్‌లో "బాబుతో నేను" కార్యక్రమం చేపట్టారు.దర్యాప్తు చేపట్టి రెండేళ్లు దాటినా ఇప్పటి వరకు చంద్రబాబుకు గానీ,టీడీపీ నేతలకు గానీ,ప్రాజెక్టు చేపట్టిన సంస్థలు గానీ రూపాయి చేరిందని నిరూపించలేదు.కానీ వ్యవస్థల్ని మేనేజ్ చేస్తూ బెయిల్ రాకుండా కుట్రలు చేస్తున్నారు.న్యాయాన్ని ధర్మాన్ని నమ్ముకున్న చంద్రబాబును కుట్రలు,కుతంత్రాలను నమ్ముకున్న జగన్ రెడ్డి ఏమీ చేయలేరన్నారు.చంద్రబాబు క్షేమంగా బయటకు రావాలని స్థానిక దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు.పట్టణంలో పలు చోట్ల చెత్త పేరుకోవడం పై అసహనం వ్యక్తం చేశారు.రోడ్ల పై చెత్తను తొలగించలేని సన్నాసి ప్రభుత్వం అవసరమా అని డా??చదలవాడ ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పోక శ్రీనివాసరావు,దుడ్డుకూరి ప్రసాద్,కె అమర్నాథ్,యర్రంశెట్టి నరహరి,ఎం సీతయ్య,బి కోటయ్య,వినోద్,బాలకృష్ణ,అంజి,వెంకట నారాయణ,దండ శ్రీను,నర్రా శేషగిరి,జూపల్లి కోటేశ్వరరావు,రంజిత్,శివప్రసాద్,సంతోష్ రెడ్డి,తుమటి విష్ణు,వాసిరెడ్డి రవీంద్ర,మన్నాన్ షరీఫ్,క్రాంతి శివ,వనమా శివ,కాసా రాంబాబు,చెన్నయ్య,కంద్రతి సాంబయ్య చింతిరాల బాలు,సికినం అమర్నాథ్,ముచ్చు వీరయ్య,మల్లవరపు శ్యాం,పెరికల రాయప్ప,పుల్లయ్య,బాలకోటయ్య,మరియాదాసు,సుబ్బారావు,బాలస్వామి,బంగారం,మాబు,సయ్యద్ బాషా,బడే బాబు,నాగూర్,రఫీ,రహమాన్,సుభాని,ఖాసీం,బాబావాలి,అలీ,ఉమర్,ఖాసింపీరా,జాన్ సైదా,ఏ వి ఆర్,కోర్నెపతి సంజీవరావు,తిరుమలకొండ నరసింహారావు,చల్లగుండ్ల హరికృష్ణ,కూరపాటి శ్రీనివాసరావు,లింగ అంతరామయ్య,రత్తయ్య,చామకూరి వెంకటరావు,నందమూరి,మానుకొండ జాహ్నవి,జల్లపల్లి శేషమ్మ,జల్లెలముడి వెంకాయమ్మ,మాబుల,అమీరూన్,మొగలిపువ్వు నాగలక్ష్మి,రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.బి

## పేదల గుండె చప్పుడు వైఎస్ జగన్

### నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



పల్నాడు జిల్లా .నరసరావుపేట. అక్టోబర్ 17 (ప్రజా పాలన ప్రతినిధి.): మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు దోచుకుంటే ఇప్పుడున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రజలకు పంచి పెడుతున్నారని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.రొంపిచర్ల మండలంలోని అలవాల గ్రామంలో "గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలోని భాగంగా నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కి ఘన స్వాగతం పలికిన గ్రామ ప్రజలు. ఈ సందర్భంగా శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నో ప్రభుత్వాలు చూశారు. ఏ ప్రభుత్వంలోనైనా నాలుగేళ్లలో ఒక్కో కుటుంబానికి లక్ష, రెండు, మూడు లక్షల రూపాయలు బ్యాంకు ఖాతాల్లో పడ్డాయా..?పేదల గుండె చప్పుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ముఖ్యమంత్రి అయిన తర్వాత వివిధ పథకాల ద్వారా నేరుగా మహిళల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమవుతున్నాయి. సంపదను చంద్రబాబు దోచుకుంటే జగనన్న ప్రజలకు పంచి పెడుతున్నాడు. ఇంతటి మేలు చేసిన ముఖ్యమంత్రిని గతంలో ఎప్పుడైనా చూశారా?. అలాంటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కి మీ ఆశీర్వాదంలు కావాలి అంటూ నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి "గడపబిగడపకూబిమనబిప్రభుత్వం" కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగిన డా.గోపిరెడ్డి ప్రభుత్వం వల్ల కల్గిన లబ్ధి ఎమేరకు జరిగిందో వివరించారు. ప్రతి గడపలోనూ డా.గోపిరెడ్డి కి ఘన స్వాగతం పలికారు. ఆయా కుటుంబాలకు జరిగిన లబ్ధి పత్రాలను డా.గోపిరెడ్డి అందజేశారు. అలాగే స్థానిక సమస్యలను తెలుసుకుంటూ వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకునేలా అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ఎంపీపీ, వైస్-ఎంపీపీ, మండల కన్వీనర్, ఎంపిటిసిలు సర్పంచులు, ఉప సర్పంచులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, కార్పొరేషన్ డైరెక్టర్లు, సొసైటీ అధ్యక్షులు, సొసైటీ సభ్యులు, నియోజకవర్గ స్థాయి నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు, సచివాలయ కన్వీనర్ లు, సచివాలయ గృహసారథులు, సోషల్ మీడియా కన్వీనర్ లు, జగనన్న అభిమానులు మరియ వివిధ హోదాలలో ఉన్న నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.


## అక్టోబర్ 18న కడపలో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. అక్టోబర్ 17 (ప్రజా పాలన ప్రతినిధి.): పల్నాడు జిల్లా నరసరావుపేట కేంద్రంలో అక్టోబర్ 18వ తేదీన కడపలో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ప్రచారం నిర్వహించడం జరిగింది కాసా రాంబాబు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బచావత్ ట్రిబ్యునల్ 811టీఎంసీలు కృష్ణానది జలాన్ని కేటాయించిందని రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్ కి 512 టీఎంసీలు తెలంగాణకు 299 టీఎంసీలు కేటాయించడం జరిగిందని రెండు తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా నది వివాదం సృష్టించి రానున్న తెలంగాణ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు మోడీ సర్కారు పావులు కదులుతుందని అందుకు అనుగుణంగా కృష్ణా జలాల పునర్ పంపిణీ పై కేంద్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేసి చేసింది బచావత్ అవార్డును ఇంతవరకు నోటిఫికేషన్ పరిస్థితిలో ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల మధ్య జ లాల పంపిణీ బాధ్యత మళ్లీ అదే ట్రిబ్యునల్కు కేంద్ర ప్రభుత్వం కట్ట పెట్టడం గమనించడమైనది నాలుగు రాష్ట్రాల కలిపి కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాల్సిన ఉండగా ఆంధ్ర తెలంగాణకు మాత్రమే కొత్త ట్రిబినల్ ఏర్పాటును పరిమితం చేయడం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్ర అదే అమలయితే తెలంగాణ ప్రాజెక్టులు అన్నిటికీ అనుమతులు వస్తాయని ఆంధ్ర ప్రదేశ్ కి తీవ్ర అన్యాయం జరుగుతుందని నాగార్జున సాగర్ ఆయికట్టు నీరు అందించే పరిస్థితి ఉండదని ముఖ్యంగా రాయలసీమ ప్రాజెక్టులు మొత్తం నీరంధక తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆయన అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేల్కోవాలని ఆంధ్ర రాష్ట్రానికి జరిగే అన్యాయాన్ని మాట్లాడాలని ఆయన డిమాండ్ చేశారు ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి చక్రవారం సత్యనారాయణ రాజు పట్టణ సహాయ కార్యదర్శి ఎస్కె చిన్న జాను సైదా సిపిఐ నాయకులు దాసరి వరహాలు, రమణ కొండలు, జక్రం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారులకు అండగా నిలిచిన కొవ్వలి

నరసాపురం, అక్టోబర్ 17 (ప్రజాపాలన ప్రతినిధి) : పట్టణంలోని చిరు వ్యాపారులకు కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు అండగా నిలిచారు. రోడ్లపై చిరు వ్యాపారాలు చేసుకునే సమయంలో ఎండ, వానల నుండి కాపాడుకునేందుకు చిరు వ్యాపారులకు కొవ్వలి రామ్మోహన్ నాయుడు మంగళవారం తన నివాసంలో భారీ గొడుగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ తమ కుటుంబాలను పోషించుకునేందుకు తోపుడు బండ్లపై చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న చిరు వ్యాపారులకు కొవ్వలి ఫౌండేషన్ ద్వారా అండగా నిలవాలనే ఉద్దేశ్యంతో గొడుగులను పంపిణీ చేశామని అన్నారు. ఎండాకాలంలో నీడను, వర్షాకాలంలో తడవకుండా ఉండేందుకు ఈ గొడుగులు బాగా ఉపయోగ పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కొవ్వలి ఫౌండేషన్ సభ్యులు సంకు భాస్కర నాయుడు, భోగిరెడ్డి ముత్యం, మల్లాడి మూర్తి, నంద్యాల బాబు, నండా రామకృష్ణ, బండారు విశ్వ మోహన్, కోటిపల్లి గోపాలం, నిమ్మకాయల బాబ్జీ, ముస్కుడి రవి తదితరులు పాల్గొన్నారు.



## ధర్మం వధ...న్యాయం చెర




పల్నాడు జిల్లా. నరసరావుపేట. అక్టోబర్ 17 (ప్రజాపాలన ప్రతినిధి.): రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి జగన్ రెడ్డి పాతరేస్తున్నారని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు మండిపడ్డారు.పౌరహక్కుల్ని హరిస్తున్నాడని స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్టులో రూపాయి కూడా పక్కదారి పట్టింది అనడానికి ఆధారం లేకపోయినా చంద్రబాబుని అక్రమంగా అరెస్టు చేసి పైశాచిక ఆనందం పొందుతున్నారని ధ్వజమెత్తారు.చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ 'బాబుతో నేను' కార్యక్రమంలో భాగంగా 35వ రోజు రిలే నిరాహార దీక్ష నిర్వహించారు.ప్రజా క్షేత్రంలో చంద్రాబాబుకి వస్తున్న ఆదరణ,జగన్ రెడ్డి అరాచకాలపై ప్రజల్లో పెరుగుతున్న అసహనాన్ని తట్టుకోలేక కక్షతో కేసు నమోదు చేశారన్నారు.ప్రజల హక్కుల్ని హరించడమే లక్ష్యంగా జగన్ రెడ్డి నాలుగేళ్ల పాలన సాగిందని అన్నారు.న్యాయం,ధర్మం నమ్ముకున్న చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకి రావడం తథ్యమని,జగన్ రెడ్డి అరాచక పాలన నుండి రాష్ట్రానికి విముక్తి అనివార్యం అని డా??చదలవాడ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంజనిపుత్రా అండగా నిలువు

### నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు



పల్నాడు జిల్లా .నరసరావుపేట. అక్టోబర్ 17 (ప్రజా పాలన ప్రతినిధి.): అక్రమ కేసుతో అరెస్టు చేసిన చంద్రబాబుకు అండగా నిలవాలని నరసరావుపేట పట్టణంలోని ఆంజనేయస్వామి ఆలయంలో విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ మాజీ ఛైర్మన్,టీడీపీ నేత గోనుగుంట్ల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు.చంద్రబాబును అరెస్టు చేసి పైశాచిక ఆనందం పొందడం తప్ప జగన్ రెడ్డి సాధించేదేమీ లేదన్నారు.అధికారంలోకి రాక ముందు నుండి ఎన్నో ఆరోపణలు చేశారు.అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్లు పూర్తైనా ఒక్క రూపాయి అవినీతి నిరోపించలేదన్నారు.ఇపుడు అరెస్టు చేసిన స్కిల్ డెవలప్మెంట్ లో కూడా చంద్రబాబుకి రూపాయి చేరింది అనడానికి ఆధారాలు చూపలేకపోతున్నారన్నారు.నీతిగా,నిజాయితీగా బతికిన చంద్రబాబు పై నిందలేయడం అంటే సూర్యునికి మరక అంటించడం లాంటిదే అన్నారు.జగన్ రెడ్డి కుట్రలు అన్నీ చెడించి చంద్రబాబు త్వరలోనే బయటకు రావడం తథ్యమన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాగివేడు గ్రామంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష

## కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పవిత్ర రెడ్డి బియ్యపు



ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి :తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలం వాగివేడు గ్రామంలో జరిగిన జగనన్న అరోగ్య సురక్ష కార్య క్రమంలో ముందుగా అంగన్వాడి వాళ్ళు ఏర్పాటు చేసిన స్టాల్ ను పరిశీలించి అనంతరం గర్భిణీ స్త్రీలకు జగనన్న పౌష్టికాహారం కిట్లను అందజేశారు.ఈ సందర్భంగా శ్రీపవిత్ర రెడ్డి మాట్లాడుతూ కుటుంబాలకు ఉత్తమమైన ఆరోగ్య సేవలు అందించాలనే లక్ష్యంతో మన ముఖ్యమంత్రి గౌ ఎ.శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మన ఇంటి పెద్ద కొడుకు లాగా ఇంటి వద్ద డాక్టర్లను పంపి మన యోగక్షేమాలు చూసుకుంటున్నా మన ముఖ్యమంత్రి కి మీ అందరి తరపున ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను అని అన్నారు. దేశంలోనే ఇలాంటి కార్యక్రమం ఏ ముఖ్యమంత్రి చేపట్టలేదని అన్నారు. ప్రతి ఒక్కరి ఈ కార్యక్రమాన్ని ఉపయోగించవలసిందిగా కోరుచున్నాను.ఎ ముఖ్య మంత్రి పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించరు ఎందుకంటే వాళ్ళకి ఓట్లు ఉండవు కాబట్టి,కానీ మన ముఖ్యమంత్రి జగనన్న పిల్లల భవిష్యత్తు కోసం ఆలోచించి మన పిల్లలు తినే తిండి దగ్గర నుంచి స్కూల్ బట్టలు,షూస్ ప్రతి ఒకటి సొంత మేనమామ లాగా చుసుకుంటునారు. ఇంక మా నాన్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి గెలిచినప్పటి నుంచి ఈ నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులోనే ఉంటున్నారు. మన గ్రామానికి 40 సంవత్సరాలుగా రోడ్ లేదని, మాకు రోడ్ ఏర్పాటు చేయాలని ప్రచారం చేస్తున్నప్పుడు గ్రామస్థులు అందరూ అడిగినారు. ఆరోజు మేము ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు మా నాన్న గారు లి2కోట్ల35 లక్షలలి వ్యయంతో పల్లం రోడ్ నుంచి వాగివేడు మీదుగా గొల్లపల్లి వరకు రోడ్డును ఏర్పాటు చేయడం జరిగింది.నియోజకవర్గంలో పేద వాలు ఎవరైనా చనిపోతే దహన క్రియల నిమిత్తం ?10,000 ఆర్థిక సహాయం అందచేస్తునాం. మీకు ఇంకా ఎటువంటి సహాయం కావాలని మేము తప్పక చేస్తామని తెలిపారు.అనంతరం వైఎస్ఆర్ కంటి వెలుగు పథకం ద్వారా 65 మంది లబ్ధిదారులకు కంటి అద్దాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు వయ్యాలా క్రిష్ణ రెడ్డి,ఎంపిడిఓ రఫీ,సర్పంచ్ వనమ్మ,ఎంపీటీసీ రాజారెడ్డి,వాసుదేవ్ రెడ్డి,శంకర్ యాదవ్,పెంచలయ్య,చెంగల్ రయులు,పాపయ్య యాదవ్,నరసింహ రెడ్డి,ఎంపీటీసీ పార్వతి,సుబ్బ రత్నమ్మ,డాక్టర్లు రాహుల్ రాజ్,రజింత,సుధీర్ కుమార్,సత్యవాణి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## "దేవర" పై లేటెస్ట్ అప్డేట్.!




ప్రస్తుతం యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా బాలీవుడ్ హీరోయిన్ జాన్వీ కపూర్ హీరోయిన్ గా దర్శకుడు కొరటాల శివ తెరకెక్కిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం "దేవర". మరి ఎన్టీఆర్ గత గ్లోబల్ హిట్ చిత్రం "రౌద్రం రణం రుధిరం" తర్వాత వస్తున్నా ఈ సినిమాపై ఇంటర్నేషనల్ ఆడియెన్స్ లో కూడా మంచి ఆసక్తి నెలకొనగా ఫ్యాన్స్ కి ఇపుడు ఈ చిత్రం కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.కొరటాల అండ్ టీం అయితే నెవర్ బిఫోర్ స్కేల్ లో ఈ సినిమాని తెరకెక్కిస్తుండగా ఓ లేటెస్ట్ అప్డేట్ సినిమాపై ఇపుడు తెలుస్తుంది. ప్రస్తుతం ఎన్టీఆర్ కి సంబంధించి కొన్ని కీలక సన్నివేశాలు మేకర్స్ తీస్తున్నారట. అలాగే ఈ షెడ్యూల్ వారమంతా కొనసాగుతుంది అని తెలుస్తుంది. అలాగే మేకర్స్ అన్నీ కూడా స్టార్ట్ చేయడానికి ముందే పలు ప్రీ ప్లాన్ లు చేయడంతో షూటింగ్ అసలు ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనసాగుతుంది అని తెలుస్తుంది. ఇక ఈ భారీ చిత్రానికి అనిరుద్ సంగీతం అందిస్తుండగా యువసుధ ఆర్ట్స్ మరియు ఎన్టీఆర్ ఆర్ట్స్ వారు నిర్మాణం వహిస్తున్నారు.

## హమ్మయ్య! ఇప్పటికి ఒకటి కలిసొచ్చింది!



హిట్టును మాత్రమే నమ్మే పరిశ్రమ మనది. ఇక్కడ సక్సెస్ లేనిదే ఏదీ లేదు. ఫ్లాపైతే ఆ తర్వాత ఐరెన్ లెగ్ అనే ముద్ర వేసి దూరం పెట్టేస్తారు. ఇటీవల అలాంటి పరిస్థితినే ఎదుర్కొంటోంది అందాల రాశీఖన్నా. ఈ బ్యూటీ గతేడాది పక్కా కమర్షియల్- థాంక్యూ చిత్రాలతో వరుస ఫ్లాప్‌లను ఎదుర్కొంది. ఆ తర్వాత తెలుగులో ఒక్కటంటే ఒక్క అవకాశం కూడా దక్కలేదు. ఒక అగ్ర హీరో ..పలువురు యువహీరోల సరసన అవకాశాలు వచ్చినట్టే వచ్చి చివరి నిమిషంలో ఛేజారాయి. పవన్ కళ్యాణ్ – హరీష్ శంకర్ కాంబినేషన్ లో 'ఉస్తాద్ భగత్ సింగ్' కోసం ఆడిషన్ కి వెళ్లిన రాశీకి చివరి నిమిషంలో అవకాశం మిస్సయింది. ఆ పాత్ర చివరికి శ్రీలీలకి చేరింది. ఇదేగాక పలువురు యువహీరోల సరసన నటించేందుకు తన పరిచయాలతో డీప్ గా ప్రయత్నించినా కానీ ఎవరూ ఛాన్సులివ్వలేదని గుసగుస వినిపించింది. సక్సెస్ ని మాత్రమే నమ్మే పరిశ్రమలో ఆ ఒక్కటీ రాకపోతే ఎలా ఉంటుందో ఈ సంధి కాలంలో అనుభవమైంది రాశీకి. క్లారిటీ ఇచ్చేసిన లోకేశ్ నెక్ట్స్ ఏంటి? అంటే.. ఇప్పుడు ఒక లేడీ డైరెక్టర్ రూపంలో రాశీకి ఒక్క ఛాన్స్ దక్కిందని తెలిసింది. సిద్ధు జొన్నల గడ్డ కథానాయకుడిగా టాలీవుడ్ స్టార్ రైటర్ కోన వెంకట్ కజిన్, స్టైలిస్ట్ నీరజ కోన ఓ సినిమాకి దర్శకత్వం వహించేందుకు సన్నాహకాల్లో ఉన్నారు. 'తెలుసు కదా' అనే టైటిల్ ని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇందులో రాశీ కథానాయికగా నటించనుందని సమాచారం. అయితే ఈ సినిమాతో తనకో హిట్టొస్తుందా లేదా? అన్నదానికి కాలమే సమాధానం చెప్పాలి. కోన నీరజ టాలీవుడ్ అగ్ర కథానాయికలందరికీ స్టైలిస్ట్ గా కొనసాగారు. సమంత, రాశీ ఖన్నా, కాజల్ సహా పలువురికి స్టైలిస్ట్ గా వర్క్ చేసారు. ఇప్పుడు దర్శకురాలిగా సత్తా చాటాలని ఉవ్విళ్లూరుతున్నారు. ఇది రాశీకి ఒక అవకాశం తెచ్చింది.

## మన దగ్గర కూడా లియో డామినేషన్




ఈ వారం థియేటర్స్ లోకి మూడు పెద్ద సినిమాలు వస్తున్నాయి. వాటిలో ఇళయదళపతి విజయ్ లియో, బాలకృష్ణ భగవంత్ కేసరి, రవితేజ టైగర్ నాగేశ్వరరావు ఉన్నాయి. ఈ మూడు చిత్రాలకి తెలుగునాట క్రేజ్ ఉంది. లియో మూవీ డబ్బింగ్ సినిమా అయిన కూడా లోకేష్ కనగరాజ్ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వస్తోన్న మూవీ కావడంతో ఎక్కువ హైప్ ఉంది. ప్రపంచ వ్యాప్తంగా చూసుకుంటే ఇప్పటికే లియో మూవీ అడ్వాన్స్ బుకింగ్స్ తో వంద కోట్లు వసూలు చేసింది. ఇది మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఇప్పుడు తెలుగు రాష్ట్రాలలో కూడా స్ట్రైట్ మూవీస్ కంటే లియో సినిమా పట్ల ఆడియన్స్ ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నారని థియేటర్స్ లో జరుగుతోన్న అడ్వాన్స్ బుకింగ్స్ చూస్తుంటే తెలుస్తోంది. ఒక్క హైదరాబాద్ సిటీ పరిధిలోని థియేటర్స్ లో 243 షోలకి గాను 150 షోలు హౌస్ ఫుల్ అయిపోయాయి. భగవంత్ కేసరి 240 షోలకి గాను 50 మాత్రమే హౌస్ ఫుల్ అయ్యాయి. ఇక టైగర్ నాగేశ్వరరావుమూవీ 140 షోలకి గాను 33 షోలు మాత్రమే వేగంగా అడ్వాన్స్ బుకింగ్స్ తో హౌస్ ఫుల్ అయ్యాయి. ఈ నెంబర్ చూస్తుంటే రెండు తెలుగు రాష్ట్రాలలో భగవంత్ కేసరి కంటే లియో చిత్రంపై ఆడియన్స్ ఎక్కువ ఆసక్తితో ఉన్నట్లు అనిపిస్తోంది. సినిమా అడ్వాన్స్ బుకింగ్స్ పరంగా చూసుకుంటే ప్రస్తుతానికి లియో మూవీ లీడింగ్ లో ఉంది. అయితే స్ట్రైట్ తెలుగు సినిమాలైన భగవంత్ కేసరిపైన బజ్ బాగానే ఉంది. మౌత్ టాక్ బట్టి ఈ సినిమాల థియేటర్స్ సంఖ్య పెరగడం లేదా తగ్గడం అనేది డిసైడ్ అవుతుంది. లియో సినిమాపై ఉన్న హైప్ కారణం అని చెప్పొచ్చు. సెకండ్ డే నుంచి మౌత్ టాక్ ఆధారంగానే ఆడియన్స్ థియేటర్స్ కి వస్తారు. మరి ఈ వీకెండ్ లో మూడు చిత్రాలలో ఏది ప్రేక్షకులని అలరించి బ్లాక్ బస్టర్ హిట్ అవుతుందనేది వేచి చూడాలి.

## కార్తీ "జపాన్" టీజర్ పై లేటెస్ట్ అప్డేట్.!




కోలీవుడ్ టాలెంటెడ్ హీరో కార్తీ నటించిన గత చిత్రం "సర్దార్" తో తాను సాలిడ్ కం బ్యాక్ ని అందుకోగా ఈ చిత్రం తర్వాత తాను చేస్తున్న మరో ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్ చిత్రమే "జపాన్". కొత్త దర్శకుడు రాజు మురుగన్ తెరకెక్కిస్తుండగా ఈ సినిమా అయితే ఇప్పుడు అంతిమ దశకి చేరుకుంది. ఇక ఈ సినిమా నుంచి ఆల్రెడీ వచ్చిన ఫస్ట్ గ్లింప్స్ కి సాలిడ్ రెస్పాన్స్ రాగా ఇపుడు ఈ సినిమా టీజర్ పై లేటెస్ట్ తెలుస్తుంది. మేకర్స్ అయితే ఇపుడు ఈ చిత్రం టీజర్ కట్ ని సిద్ధం చేస్తున్నారట. ఇది తెలుగు వెర్షన్ కి సంబంధించి కూడా వర్క్ జరుగుతున్నాయి. మొత్తానికి అయితే జపాన్ టీజర్ అతి త్వరలోనే వచ్చేస్తుంది అని చెప్పాలి. మరి బహుశా దసరా కానుకగా ఏమన్నా మేకర్స్ విడుదల చేస్తారో చూడాలి. ఇక ఈ చిత్రానికి జివి ప్రకాష్ సంగీతం అందించగా రష్మిక మందన్నా హీరోయిన్ గా నటిస్తుంది. అలాగే డ్రీం వారియర్ పిక్చర్స్ వారు నిర్మాణం వహిస్తున్నారు. దీపావళి కానుకగా రిలీజ్ కి తీసుకొస్తున్నారు.

## వరలక్ష్మి కి దెయ్యాలంటే భయమా?



దేవుడు..దెయ్యాల్ని నమ్మేవారున్నారు...నమ్మని వారున్నారు. రాంగోపాల్ వర్మ దేవుడు లేడని వాదిస్తాడు. అలాగే దెయ్యాల మీద అపారమైన నమ్మకంతో సినిమాలు చేస్తాడు. దెయ్యాలున్నాయా? లేవా? అని అడిగితే సరైన సమాధానం మాత్రం చెప్పడు. జనాలు చూస్తున్నారు కాబట్టి నేను తీస్తున్నాను అంటాడు. మరి కోలీవుడ్ నటి దెయ్యాలకు భయపడుతుందా? లేక ధైర్యంగా దెయ్యాలకైనా ఎదురెళ్తుందా? అంటే అమ్మడు మేకపోతు గాంభీర్యం ప్రదర్శించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆమె 'మాన్షన్ 24' అనే వెబ్ సిరీస్ చేస్తోన్న సంగతి తెలిసిందే. ఈ సిరీస్ ప్రచారంలో భాగంగా హైదరాబాద్ లో హల్చల్ చేసిన అమ్మడు హారర్ సినిమాలు కేవలం ఇంట్లే పగటి పూట మాత్రమే చూస్తుందిట. రాత్రుళ్లు చూడదట. నిజానికి దెయ్యాల సినిమాలు రాత్రి సమయంలో చూస్తే థ్రిల్..కిక్ దొరుకుతుందని అంతా అంటారు. ఆ జానర్ సినిమాలు ఇష్టపడే వారు రాత్రి పూటే వాటిని చూస్తారు. కానీ వరలక్ష్మి రాత్రి పూట వాటి జోలికి వెళ్లదు. అలాగని దెయ్యాలంటే భయమా? అంటే కాదన్నట్లు మేకపోతుగాంభీర్యం ప్రదర్శించింది. ఓ పాత్రికేయుడు దెయ్యం సినిమా చేస్తున్నారు? దెయ్యాలంటే భయపడతారా? అంటే తాను ఏ సినిమా చేసినా ఆ సినిమా సెట్లో సాయంత్రం అన్ని వదిలేసి వస్తానని తెలిపింది. ఎంత సవాల్ తో కూడుకున్న పాత్ర అయినా దాని గురించి ఇంటికొచ్చిన తర్వాత ఆలోచించి ఒత్తిడికి గురవ్వడం వంటివి చేయనని అంది. అలాగే దేవుడ్ని నమ్ముతారా? అంటే తప్పకుండా అన్నట్లు బధులిచ్చింది. డబ్బింగ్ చెప్పేటప్పుడే అన్ని ఎపిసోడ్లు చూసేసాను. సిరీస్ చాలా బాగా వచ్చింది. ఓంకార్ చక్కగా తెరకెక్కించారు. ప్రేక్షకులంద రికీ నచ్చుతుంది అని అంది.

## మెగా ప్రిన్స్ పెళ్లి ఏర్పాట్లలో తగ్గేదేలే..



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ఒక ఇంటివాడవుతున్న సంగతి తెలిసిందే. తన ప్రేయసి లావణ్య త్రిపాఠిని అతడు పెళ్లాడుతున్నాడు. నవంబర్ 1వ తేదీన వరుణ్ తేజ్ – లావణ్య త్రిపాఠి వివాహం జరగనుంది. వీరి వివాహ సన్నాహాల్లో భాగంగా ప్రీ వెడ్డింగ్ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. మెగాస్టార్ చిరంజీవి ఇంట స్పెషల్ పార్టీ అనంతరం ఈ వేడుకల్లో జోష్ మొదలైంది. ఇటలీలోని టస్కానీలో తమ డెస్టినేషన్ వెడ్డింగ్‌ను చాలా జాగ్రత్తగా ప్లాన్ చేసుకున్నారని కొంత కాలంగా కాబోయే దంపతులపై వార్తలు వస్తున్నాయి. టస్కనీలోని విలాసవంతమైన రిసార్ట్‌లలో ఒకటైన బోర్గో శాన్ ఫెలిన్ రిసార్ట్‌లో హిందూ ఆచారాలకు అనుగుణంగా వివాహ వేడుక నిర్వహిస్తారని సమాచారం. ఈ పెళ్లికి మెగా, అల్లు కుటుంబాల నుంచి అందరూ హాజరవుతారు. అలాగే వరుణ్ తేజ్ కి అత్యంత సన్నిహితులు, స్నేహితులు వేడుకకు ఎటెండవుతారని తెలిసింది. ముఖ్యంగా మెగా హీరోలంతా ఈ వేడుకలో చిల్ చేసే వీలుందని చెబుతున్నారు. ఎళ్లి అంటే ఆషామాషీనా? భారీ ఏర్పాట్ల కోసం ఖర్చు అదే రేంజులో ఉండనుంది. ముఖ్యంగా మెగాస్టార్ చిరంజీవి సహా మెగా కుటుంబం వేదిక వద్ద ప్రత్యేక వాహనాల కోసమే భారీగా ఖర్చు చేస్తున్నారని సమాచారం. ఇక రిసార్ట్ బడ్జెట్ కోట్లలో ఉందని తెలుస్తోంది. ఈ రిసార్ట్‌కి మొత్తం కుటుంబం ప్రయాణ ఖర్చులను వరుణ్ తేజ్ భరిస్తాడు. వారి కుటుంబ సభ్యులు, బంధువులు పెళ్లి వేడుకలను పూర్తిగా ఎంజాయ్ చేసేలా ఏర్పాట్లు చేశారు. అందమైన జంట ప్రేమాయణం ఇటీవల హాట్ టాపిక్. 2017లో మిస్టర్ చిత్రీకరణ సమయంలో వరుణ్ తేజ్- లావణ్య త్రిపాఠి ప్రేమలో పడ్డారు. చాలా కాలం దాగుడుమూతల ఆటపై మీడియాలో గుసగుసలు వినిపించాయి. అయినా ఈ జంట స్థిరమైన సంబంధంలో ఉన్నారు. ఈ ఏడాది ప్రారంభంలో వీరి నిశ్చితార్థం జరిగింది. అల్లు వారి ప్రీవెడ్డింగ్ పార్టీ: వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి పెళ్లి ఇటలీలో జరగనుండగా.. అల్లు అర్జున్ – స్నేహ రెడ్డి హోస్ట్ చేసిన వారి ప్రీ-వెడ్డింగ్ వేడుకల ఫోటోలు సోషల్ మీడియాలో షేర్ అవుతున్నాయి. ఈ పార్టీకి పలువురు అతిథులు హాజరయ్యారు. అల్లు హోస్ట్ చేసిన ప్రీ-వెడ్డింగ్ పార్టీకి నితిన్, సాయి ధరమ్ తేజ్, ఉపాసన కొణిదెల, నిహారిక కొణిదెల వంటి ప్రముఖ అతిథులు హాజరయ్యారు. పార్టీలో రామ్ చరణ్ మిస్సయ్యారు. అద్భుతమైన పార్టీని ఇచ్చిన అల్లు, స్నేహలకు వరుణ్ తేజ్ కృతజ్ఞతలు తెలిపాడు. కెరర్ మ్యాటర్ కి వస్తే వరుణ్ తేజ్ – మానుషి చిల్లర్ జంటగా నటించిన తదుపరి చిత్రం విడుదలకు రావాల్సి ఉంది.

## మెగాస్టార్ వీరాభిమానిగా "పుష్పరాజ్"..



పాన్ ఇండియా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా రష్మికా మందన్నా హీరోయిన్ గా దర్శకుడు సుకుమార్ తెరకెక్కిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం "పుష్ప 2 ది రూల్" కోసం అందరికీ తెలిసిందే. మరి ఈ చిత్రాన్ని పుష్ప 1 తో పోలిస్తే మరింత గ్రాండ్ లెవెల్లో తెరకెక్కిస్తుండగా ఇప్పుడు పుష్ప 2 షూటింగ్ ని మేకర్స్ తెరకెక్కిస్తున్నారు.అయితే ఈ చిత్రం బ్యాక్ డ్రాప్ ని సుకుమార్ పీరియాడిక్ సమయంలో ప్లాన్ చేయగా ఫస్ట్ పార్ట్ అయితే 1990 అందులో ఫ్లాష్ బ్యాక్ 1980 కన్నా ముందు నుంచే ఉంటుంది. మరి ఇప్పుడు 2 కి అయితే పుష్ప రాజ్ పాత్ర 2000 లోకి కూడా వస్తుంది. మరి ఈ టైం లో అయితే అప్పట్లో టాలీవుడ్ ఇండస్ట్రీ ని రూల్ చేస్తున్న మెగాస్టార్ చిరంజీవి హవా నడుస్తున్న సంగతి తెలిసిందే.మరి అప్పట్లో మెగాస్టార్ కి ఉన్న హార్డ్ కోర్ ఫ్యాన్ గా పుష్ప రారాజే కనిపించబోతున్నాడని తెలుస్తుంది. ఇపుడు సీన్స్ కూడా అవే తెరకెక్కిస్తున్నారు అని ప్రెజెంట్ అయితే "ఇంద్ర" రిలీజ్ టైంలో కనిపించనున్నాడు. మొత్తానికి అయితే బన్నీ ఆఫ్ లైన్ లో కూడా మెగాస్టార్ కి వీరాభిమాని కాగా సినిమాల్లో కూడా ఓ హార్డ్ కోర్ ఫ్యాన్ గా కనిపించబోతున్నాడు అని చెప్పాలి. మరి అప్పట్లో మెగాస్టార్ కి ఉన్న హార్డ్ కోర్ ఫ్యాన్ గా పుష్ప రారాజే కనిపించబోతున్నాడని తెలుస్తుంది. ఇపుడు సీన్స్ కూడా అవే తెరకెక్కిస్తున్నారు అని ప్రెజెంట్ అయితే "ఇంద్ర" రిలీజ్ టైంలో కనిపించనున్నాడు. దీనికి సంబంధించి ఓ పిక్ కూడా వైరల్ గా మారింది. మొత్తానికి అయితే బన్నీ ఆఫ్ లైన్ లో కూడా మెగాస్టార్ కి వీరాభిమాని కాగా సినిమాల్లో కూడా ఓ హార్డ్ కోర్ ఫ్యాన్ గా కనిపించబోతున్నాడు అని చెప్పాలి.



Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.